## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)


**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly **BADAR** Qadian **Telugu**

సంపుటి 4

సంచిక 09

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

28 ఫిబ్రవరి 2019, 22 జమాది ఉస్సాని 1440, హి.ఖ, 28 తబ్లీఘ్ 1398, హి.శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قُلْ اِنْ تُخْفُوْا مَا فِيْ صُدُوْرِكُمْ اَوْ تُبْدُوْهُ يَعْلَمْهُ اللهُ ؕ وَيَعْلَمُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ؕ وَاللهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ○

(వారితో) నీవు ఇట్లు చెప్పుము. " మీరు హృదయములలో దాచుకున్నను, బహిరంగము చేసినను అల్లాహ్ ఎరుగును. ఆకాశములందు ఏమున్నదో, భూమి యందు ఏమున్నదో అతడెరుగును. అల్లాహ్ అన్నియు చేయగల సమర్థుడు." (ఆలే ఇమ్రాన్: 30)

**వాస్తవమేమనగా, మానవుడు తన ఉద్వేగములను శుద్ధి చేసుకొని, మనోభావాలను విడనాడి, దేవుని ఆకాంక్ష మెరకు నడిచినచో అతడి ఏ చర్య కూడ అసవ్యమైనది కాజాలదు. పైగా అతడి ప్రతి కదలిక దేవుని ప్రీతికనుగుణముగా ఉండును. దేవుని ఆకాంక్ష మేరకు నడుచుకోనప్పుడే మానవుడు సమస్యలలో చిక్కుకొననే విషయం మరియు దేవుని ఆకాంక్ష అందుకు భిన్నముగా ఉండునని బహిర్గతమవుతుంది.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### నిష్టాపరుని కొరకు ఆధ్యాత్మిక సంపద:-

ఈ ఆధ్యాత్మిక సిరి సంపదలకు సమపాటియే లేవు, నిష్టాపరుని విశిష్టతను గూర్చి మరొక చోట అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. ఇన్ అవ్‌లియాహుహు ఇల్లల్ ముత్తఖూన్. (అల్ అన్‌ఫాల్ : 35) నిష్టాపరులే దైవజనులు. అనగా అల్లాహ్ మిత్రులు. కొద్ది పాటి కష్టాలను అనుభవించి నందుకే దేవుని సన్నిహితులు కావడం ఇందెంతటి అదృష్టం. నేడు ఇదెంతో ప్రోత్సాహ్ కాలం. ఒకవేళ ఏ అధికారి అయినా, నాయకుడైనా ఒకరిని నీవు నా మిత్రుడవు అని అనినచో లేదా ఒకరికి కుర్చి వేసినచో, ఒకరిని గౌరవించినచో అతడు గొప్పగా భావించుకొనును, పైగా అట్టి గౌరవంను గూర్చి ప్రచారం చేసుకుంటూ తిరుగుతాడు. అలాంటిది స్వయముగా అల్లాహ్‌యే ఒకరిని తన మిత్రుడని ప్రకటించినచో అట్టి వ్యక్తికి ఎంతటి కీర్తి ప్రతిష్టలు చెందుతాయో ఆలోచించుము. అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నోటి ద్వారా ఈ వాగ్దానాన్ని బహిర్గత పర్చాడు. ఈ వాగ్దానంను గూర్చి బుఖారిలోని ఒక హదీస్‌లో కూడ ప్రస్తావన గలదు. **లా యజాలు యతఖర్రబు అబ్ది బిన్నవాఫీలి హత్తా ఉ హిబ్బహు ఫ ఇజా అబబ్‌తుహు కున్‌త్ సమ్‌అ ఉల్లజి మస్మహు బిహి వబసర హుల్లజి యుబ్‌సిరు బిహి వ యదహుల్లతి యబ్‌తిషుబిహా వ రిజ్‌ల హుల్లతి యమ్‌షి బిహా వల ఇన్ సఅల్‌ని లఅతియతుహు వల ఇస్ ఇస్తే ఆజని ల ఉ హిజన్నహు** (సహి బుఖారి, జజహుర్రబహ్, బాబ్ త్తవజ్). అనగా " నవాఫిల్ ద్వార నా మిత్రుడు నా సాన్నిహిత్యంను పొందుతాడు" అని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు.

### ఫరాఇజ్ (విధి గావింపబడినవి) మరియు నావాఫిల్ (మిక్కిలి).

మానవుడు తలపెట్టు నట్టి సత్కార్యములన్ని రెండు భాగాలలో ఉండును. ఒకటి ఫరాఇజ్ (విధిగావింపబడినవి), రెండవది నవాఫిల్ (మిక్కిలి). ఫరాఇజ్ అనగా మానవుడు తప్పకుండా చేయవలసినవి. ఉదా॥ అప్పు తీర్చడం, ఉపకారానికి బదులుగా ఉపకారం చేయడం. ఆ ఫరాఇజ్‌లు పూర్తిచేయడమే గాకుండా ప్రతి ఉపకారంతో పాటు నవాఫిల్ కూడ ఉంటాయి. అనగా తమకు చేసిన పుణ్యానికి బదులుగా రెట్టింపు పుణ్యము చేయుట. అదే విధముగా తలపెట్టిన ఉపకారము కన్న మిక్కిలి ఉపకారం అనగా పరోపకారం తలపెట్టుట. ఇవి నావాఫిల్ అనబడును. ఇవి ఫరాఇజ్‌ల పరిపూర్ణతకు, సంపూర్ణతకు సహకరించును. దైవ జనులు ధార్మిక కార్యకలాపాల పరిపూర్ణతను నవాఫిల్ ద్వారా పూర్తిచేయుదురని ఈ హదీస్‌లో పేర్కొనడం జరిగింది. ఉదా॥ వారు జకాత్ చెల్లించడమే గాకుండా వారు ఇతర ధానధర్మాలు కూడ చేస్తూంటారు. ఇలాంటి వారికే అల్లాహ్ మిత్రుడగును. అల్లాహ్ స్నేహం ఎంతగా ఉండుననగా అతడు తన మిత్రుని చేతులుగా, కాళ్ళులాగా తాను మాట్లాడు నాలుకగా మారును.

### ప్రతి కదలిక దేవుని ప్రీతికనుగుణముగా ఉండవలెను:-

వాస్తవమేమనగా, మానవుడు తన ఉద్వేగములను శుద్ధి చేసుకొని, మనోభావాలను విడనాడి, దేవుని ఆకాంక్ష మెరకు నడిచినచో అతడి ఏ చర్య కూడ అసవ్యమైనది కాజాలదు. పైగా అతడి ప్రతి కదలిక దేవుని ప్రీతికనుగుణముగా ఉండును. దేవుని ఆకాంక్ష మేరకు నడుచుకోనప్పుడే మానవుడు సమస్యలలో చిక్కుకొననే విషయం మరియు దేవుని ఆకాంక్ష అందుకు భిన్నముగా ఉండునని బహిర్గతమవుతుంది. ఇలాంటి వ్యక్తి ఉద్వేగములకు లోనగును. అనగా ఆవేశంనకు లోనై తాను చేయు చర్యల వలన వాజ్యము వంటి వాటిలో చిక్కుకొనును. నేరాలలో చిక్కుకొందురు. కాని ఒకవేళ ఒకరి సంకల్పం దైవ గ్రంథమునకు భిన్నముగా అతడి ఏ నడవడిక, చర్య ఉండకూడదని సంకల్పించుకొని, ప్రతి విషయంలో దైవ గ్రంథమును అనుసరించినచో నిశ్చయముగా దైవ గ్రంథము అతనికి సరైన మార్గమును చూపును. **వలా రత్‌బిన్ వలా యాబిసిన్ ఇల్లా ఫి కితాబిన్ ముబీన్** (అల్ అనామ్: 60). కావున మనం దైవ గ్రంథము నుండే సలహాలు తీసుకుందామని సంకల్పించుకున్నచో మనకు ఖచ్చితముగా సరైన సలహా లభించును. కాని ఎవరైతే ఉద్వేగమునకు లోనగునో వారు తప్పకుండా నష్టపోవుదురు. కొన్ని సందర్భాలలో అతడు జరిమాన కూడ చెల్లించుకోవలసి వచ్చును. కాని అందుకు భిన్నముగా అల్లాహ్ తాలా ఇలా తెల్పినాడు. నా మిత్రుడు నాతో మాట్లాడుకుంటూ, నాతో నడుచుకుంటూ ఉన్నచో అతడు నాలోనే కలసిపోయినట్లుగా భావించబడును. కావున అతనిలో లీనమవ కుండా ఉన్నవ్యక్తి అతనికి దూరమవుచున్నట్లు భావించబడును. కాని అల్లాహ్ తెల్పినట్లుగా అతడు దైవంలో లీనమైనచో అతని విశ్వాసాన్ని అంచాన వేయలేము. వారిని ప్రోత్సహిస్తూనే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. మన్ ఆద లి వలియ్యన్ ఫఖద్ ఆజన్‌తుహు బిల్ హర్‌బి. (హదీస్). అనగా ఏ వ్యక్తి నా మిత్రున్ని ఎదురించునో అతడు నన్ను ఎదురించినవాడగును. కావున ఒక నిష్టాపరుని ఘనత ఎంత గొప్పగా ఉన్నదో, అతని అంతస్థు ఏ స్థాయిలో ఉందో చూడండి. తన సన్నిహితున్ని వేదించడం తనన వేధించినట్లగునని తెల్పు దేవుని వాక్యములో అతనికి దైవ సన్నిది నుండి ఏ విధమైన సహాయ సహకారములు అందునో బహిర్గతమవుతుంది.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:-

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ తషహ్హుద్, తస్మియా పఠించిన తరువాత ఇట్లు తెల్పిరి: జమాఅత్ అహ్మదియ్య అల్లాహ్ తాలా కృపానుసారం విశ్వవ్యాప్తముగా జమాఅత్ స్థిర పడిన ప్రతిచోట ధార్మిక సభలు నిర్వహించడం జరుగుతుంది. జల్సా ఏర్పాట్లు కొరకు సేవకులు కూడ ఉంటారు. అల్లాహ్ తాలా దయ వలన జమాఅత్ ఏర్పడిన ప్రతి చోట జల్సా ఏర్పాట్ల కొరకై సేవకులు తమ బాధ్యతలను నిర్వర్తించుట కొరకై ప్రత్యేక శిక్షణ తీసుకోవడం జరుగుతుంది. వివిధ చోట్ల జల్సాలను నిర్వహిస్తున్న సందర్భములో మరియు నేను ప్రత్యేకముగా పాల్గొంటున్న యు.కే మరియు ఇతర ప్రాంతాలలో సేవలకులను ఉద్దేశించి సూచనలు ఇవ్వడం జరుగుతుంది. ఆ సూచనలు అల్లాహ్ తాలా కృపానుసారం ఎం.టి.ఏ ద్వారా అన్ని ప్రాంతాలకు చేరుకుంటాయి. ఎం.టి.ఏ తో ముడిపడి ఉన్న ప్రతి ఒక్క సేవకుడు తమ బాధ్యతలను తెలుసుకొంటాడు. అయినప్పటికి బాధ్యతలను గుర్తు చేయడం కూడ అల్లాహ్ తాలా ఆజ్ఞలలో భాగమే.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు తెలుపెను: జల్సాలో సేవకులుగా వచ్చు ప్రతి ఒక్కరు స్వంత ఆసక్తితోనే వచ్చారని, బలవంతముగా కాదని, కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథులకు సేవ చేయుటకు వచ్చామని గుర్తుంచుకోవలెను. మానవుడు తమ ఇంటికి వచ్చే అతిథికి వీలైనంతలో స్థోమతను బట్టి మర్యాదలు చేస్తాడు. మనకు ఎంతో గౌరవ నీయులైన వ్యక్తి అతిథులకు సేవ చేయాలని సూచించారు. ప్రత్యేకించి దైవ చింతనతో ప్రయాణించే అతిథులకు ప్రత్యేక శ్రద్ధతో మర్యాదలు చేయవలసిన అవసరం ఉన్నది.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు తెలుపెను: నేను చాలా సంవత్సరాల తరువాత ఇక్కడి కెనడా జల్సాలో పాల్గొంటున్నాను. నా దృష్టిలో ఇక్కడి ఏర్పాట్ల విషయంలో కెనడా జల్సాలో సేవ చేయు సేవకులు తమ కార్యకలాపాలను నిర్వహించ డంలో ప్రతి చిన్న కార్యమును ప్రత్యేకముగా అర్థం చేసుకొనే అనుభవజ్ఞులైనారని నమ్ముతున్నాను. ఇన్షా అల్లాహ్. నేను వారి పట్ల నమ్మకం కల్గి యున్నాను, అయినప్పటికి కొన్ని సందర్భాలలో క్రొత్తగా వచ్చు సేవకులు కూడ ఉంటారు. గత కొన్ని సంవత్సరాల నుండి పాకిస్తాన్ నుండే సేవకులు వస్తూ ఉన్నారు. పాకిస్తాన్‌లో ప్రత్యేకించి రబ్వాలో జల్సా జరిగినంత కాలం వారిని అనుభవజ్ఞులుగా పరిగణించే వారు. పాకిస్తాన్‌లో దాదాపు 1984 సంవత్సరము నుండి నేటి వరకు 33, 34 సంవత్సరాల నుండి జల్సా నిర్వహించడం లేదు. ఒకప్పుడు అక్కడ జల్సాలో సేవకుల ఒక తరం వృద్ధాప్యంనకు చేరుకున్నది. పెద్ద వయస్సు గల కొందరు వృద్ధులు బహుశ ఈ లోకము నుండి వెళ్ళిపోయారు. అప్పుడు ఎవరైతే బాల్య దశలో ఉన్నారో, వారు యువకులై బహుశ అన్సార్ దశకు చేరుకున్నారు. పాకిస్తాన్ నుండి ఇక్కడకు వచ్చు ప్రతి సేవకుడు వారు రబ్వా లేదా ఇతర ప్రాంతాలకు చెందిన వారైనను వారికి అంతగా అనుభవం ఉండి ఉండదు. రబ్వాలో ప్రతి సంవత్సరము లేదా సంవత్సరములో అనేక సార్లు డ్యూటీలు నిర్వహిస్తారు. ఎప్పటికైన అల్లాహ్ తాలా పరిస్థితులను చక్కదిద్దినచో వెంటనే బాధ్యతలను నిర్వహించుటకు లంగర్ (వంటశాల)లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికి శిక్షణ కాలం నుండి వెళ్ళడం, ఏదైనా కార్యమును అనుభవంతో నిర్వహించడం, ప్రత్యక్షముగా అతిథులకు సేవ చేయడం వేరు. అందు చేతనే క్రొత్తగా సేవ చేయుటకు వచ్చు వారిలో అప్పటి చిన్న పిల్లలు, నేడు యువకులై సేవకులుగా మారిరి. క్రొత్తగా వారిలో కొందరు పదవీ దారులు, సేవకులుగా ఉన్నారు. ఎక్కడ విధులు నిర్వహించ వలసినప్పటికి కొన్ని ఇబ్బందులను ఎదుర్కో వలసి ఉంటుంది. కొందరు విధులు నిర్వహించే వారికి కోపం తెప్పించుటకు ప్రయత్నింతురు. కొన్ని పరిస్థితులలో సహనం కోల్పోయి చిరాకు పడడం జరుగుతుంది. కాని ఒక అహ్మది ఎల్లప్పుడు ఉన్నత వ్యక్తిత్వంతో ఉండవలెనని గుర్తుంచుకోవాలి. ఇతరుల చెడు ప్రవర్తన అతని వ్యక్తిత్వంపై ఏ మాత్రం దుష్ప్రభావం చూపకూడదు. అత్యంత ఇబ్బందికరమైన పరిస్థితులలో కూడ చిరునవ్వుతో తమ కార్యాన్ని నిర్వహిస్తుండడం ఉత్తమమైన సుగుణం. అతిథులతో ఏ విధముగాను చెడుగా ప్రవర్తించ కూడదు.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు తెలుపెను: ఈ విషయములను సహాయకులు, సేవకులు తమ అధికారులకు తెలుపవలెను. వారు తమ అమీర్ గారికి ఫలాన వారు ఈ విధముగా చెడుగా ప్రవర్తిస్తున్నారని తెలపాలి. ఫలితముగా వారు క్రమ శిక్షణ శాఖ వారికి వివరించి సంస్కరించే ప్రయత్నం చేస్తారు. అంతేకాని ఎవరు కూడ ప్రత్యక్షంగా జగడ మాడరాదు.

ట్రాఫిక్‌ను నివారించే వారు పార్కింగ్ సమయంలో, మునుపటి కన్న ఎక్కువ కార్లు అయ్యాయి కాబట్టి ట్రాఫిక్‌ను నివారించేందుకు సరైన మార్గ నిర్దేశనం చేయాలి. వాటిని పార్కింగ్ స్థలమునకు తీసుక వెళ్ళడం కష్టమైన కార్యమే. కొందరు అక్కడ పార్కింగ్‌నకు స్థలం లేకున్నను బలవంతముగా పార్కింగ్ చేయుటకు ప్రయత్నిం చుదురు. అలాంటి పరిస్థితులలో వారితో ప్రేమతో వ్యవహరిం చుము. ఎవరైతే నియమ నిబంధనలను ఉల్లఘించు దురో వారిని గురించి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయాలి. ఫలితముగా క్రమశిక్షణ శాఖ వారు వారికి సమస్యను వివరించి సంస్కరించుటకు ప్రయత్నించుదురు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా ప్రసంగించిరి. : అదే విధముగా భోజనం చేయు సమయంలో అనేక మంది పలు రకాల అభిరుచులు, అలవాట్లను కల్గి యుందురు. కొందరు భోజనం చేయు సమయంలో నాటకాలు కూడ చేస్తుంటారు. ఆ సమయంలో అచట సేవ చేయు కార్యకర్తలు వారి నాటకాలను సహనంతో భరించండి. తల్లి తన బిడ్డకు భోజనం తినిపిస్తున్నప్పుడు ఎంత సంయమనం పాటిస్తుందో ఆ విధమగా సంయమనమును పాటిస్తూ, వారితో చెడుగా ప్రవర్తించరాదు.

అదే విధముగా పరిశుభ్రతకు చెందిన శాఖ కూడ గలదు. పరిశుభ్రత ఎంతో ముఖ్యమైనది. జల్సాలో సేవ చేయువారు కూడ పరిశుభ్రతను పాటించవలెను. ఇందుకు ప్రత్యేకముగా ఆరోగ్యము -పారిశుధ్యం అనే ఒక శాఖను కేటాయించడమైనది. ఏ పనిని కూడ తక్కువగా అంచన వేయరాదు. ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను నిర్వర్తించవలెను. ప్రతి కార్యమును చిరునవ్వుతో చేసేందుకు ప్రయత్నించవలెను.

ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా సెక్యూరిటి కేవలం రక్షణ విభాగంలో గల విధులు నిర్వహిస్తున్న వారే కాకుండా ప్రతి సేవకుడు తమ తమ పరిధిలో తామ ప్రాంతానికి కుడి ఎడమల వైపు ప్రత్యేక దృష్టిని కేంద్రికరిస్తూ ఎల్లప్పుడు అప్రమత్తముగా ఉండాలి.

జల్సా జరుగుచున్న రోజులలో ప్రతి కార్యము దుఆల ఫలితముగా సాఫల్యము పొందుననే విషయమును ముఖ్యముగా గుర్తుంచుకోవాలి. అందుచేత విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధను చూపాలి. జల్సాలో విధులు నిర్వహించడం కూడ ఆరాధనలలోని ఒక భాగమేనని గుర్తుంచుకోవాలి.

నమాజ్ చేయు ఆజ్ఞా ఉన్న ప్రతి చోట సామూహికముగా నమాజ్ చేయు ఆజ్ఞాయే గలదు. కావున ప్రతి ఒక్కరు సామూహి కముగా నమాజ్ సల్పుట తప్పనిసరి. జల్సా విధి నిర్వాహణ సమయంలో మస్జిద్‌కు వెళ్ళి నమాజ్ సల్పే అవకాశం లేకున్నచో ఆ తరువాత ప్రతి శాఖ వారు వేరు వేరుగా సామూహిక నమాజ్‌లు సల్పవలెను. అధికారులు కూడ సామూహి కముగా నమాజ్ సల్పే విధముగా తగు చర్యలు తీసుకోవాలి.

అల్లాహ్ తాలా ఈ జల్సాను అన్ని విధాలుగా శుభప్రధము చేయుగాకా!. అల్లాహ్ తాలా మీ అందరికి ఉత్తమ సేవ చేయు భాగ్యము కల్గించు గాకా!. (9 పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

నేను నేడు ప్రస్తావించదలచిన బద్రి అనుచరులలో మొదటి వారు హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్. హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్ ఖురైష్ తెగకు చెందినవారు. వీరి తండ్రిపేరు సుఖైలత బిన్త్ ఖుజాయి. వీరు మదీనా ప్రస్థానం చేసిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్ మరియు హజ్రత్ మున్జిర్ బిన్ ముహమ్మద్‌ల మధ్య మరి కొన్ని కథనాల ప్రకారం హజ్రత్ సుఫియాన్ బిన్ నసర్‌ల మధ్య సోదరభావాన్ని నెలకొల్పిరి. హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్ తమ సోదరులు హజ్రత్ ఉబైదహ్‌తో మరియు హుసైన్‌లతో కలసి బదర్ యుద్ధములో పాల్గొన్నారు. అదే విధముగా వీరు ఉహద్ మరియు ఖందఖ్‌తో పాటు అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొను అదృష్టాన్ని పొందారు. వీరు 32వ హిజ్రిలో 70 సంవత్సరాల వయస్సులో పరమపదించారు.

మరొక అనుచరులు హజ్రత్ సులైం బిన్ హారిస్ అన్సారి. వీరు కూడ ఖజ్‌రుజ్ తెగకు చెందిన బనూదీనార్ వంశానికి చెందినవారు. వీరు బనూ దీనారు వంశానికి బానిసయే అని కూడ వీరిని గూర్చి చెప్పుకుంటారు. అంతేగా వీరు హజ్రత్ జహాఖా గారి సోదరులని కూడ చెప్పుకుంటారు. మొత్తానికి మనకు దొరికిన ఆధారాల ప్రకారం వీరి గూర్చి రెండు రకాల కథనాలు గలవు. వీరు బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధంలో వీరమరణంను పొందు భాగ్యమును చేజిక్కించుకున్నారు.

మరొక అనుచరులు హజ్రత్ సమాక్ బిన్ సఅది. వీరి తండ్రి సఅది బిన్ సఅలబ. వీరు హజ్రత్ నుఅమాన్ బిన్ బషీర్‌కు తండ్రి కాగా, హజ్రత్ బషీర్ బిన్ సఅద్‌కు సోదరులగుదురు. వీరు బదర్ యుద్ధంలో తన సోదరుడు హజ్రత్ బషీర్‌తో కలసి పాల్గొనెను. ఉహద్ యుద్ధంలో కూడ పాల్గొన్నారు. వీరు ఖజ్‌రజ్ తెగకు చెందినవారు

మొదటి ఉక్బా బైఅత్ కన్న ముందు అన్సార్‌లకు చెందిన ఆరుగురు వ్యక్తులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మక్కాలో కలిసిరి. ఆ ఆరుగురు అనుచరులు ఇలా గలరు. అసద్ బిన్ జరార, ఔఫ్ బిన్ హారిస్, రాఫిఅ బిన్ మాలిక్ బిన్ అజ్లాన్, ఖత్బా బిన్ ఆమిర్ బిన్ హదీద, ఉక్బా బిన్ ఆమిర్ నాబి, మరియు జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ రియాబ్. వీరందరు ఇస్లాంను స్వీకరించిరి. వీరు తిరిగి మదీనాకు వచ్చిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి మదీనా వారికి తెలియపర్చిరి.

హజ్రత్ మున్జిర్ బిన్ అమ్రూను గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఇలా వ్రాసారు. " వీరు ఖజ్‌రజ్ తెగకు చెందిన బనూ సఇదకు చెందినవారు. సూఫి తత్వపు స్వభావం గలవారు. బిఇరే మవూన ఘటనలో వీరమరణం పొందిరి. "

వీరు అనుచరులు, అద్భుత విశిష్టతలు గలవారు, వీరే మనకు అల్లాహ్ తాలాతో విధేయతను ప్రదర్శించు ఉదాహరణను చూపినారు, దైవభీతి విధానాన్ని నేర్పినారు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాక్యాలను మనస్ఫూర్తిగా స్వీకరిస్తూ పరిపూర్ణ విధేయత విధానాన్ని నెలకొల్పినారు. అల్లాహ్ వీరందరి స్థాయిని పెంచుగాకా!

సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 25 జనవరి 2019 ( 25 సులహ్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేను నేడు ప్రస్తావించదలచిన బద్రి అనుచరులలో మొదటి వారు హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్. హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్ ఖురైష్ తెగకు చెందినవారు. వీరి తండ్రిపేరు సుఖైలత బిన్త్ ఖుజాయి. వీరు మదీనా ప్రస్థానం చేసిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్ మరియు హజ్రత్ మున్జిర్ బిన్ ముహమ్మద్‌ల మధ్య మరి కొన్ని కథనాల ప్రకారం హజ్రత్ సుఫియాన్ బిన్ నసర్‌ల మధ్య సోదరభావాన్ని నెలకొల్పిరి. హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్ తమ సోదరులు హజ్రత్ ఉబైదహ్‌తో మరియు హుసైన్‌లతో కలసి బదర్ యుద్ధములో పాల్గొన్నారు. అదే విధముగా వీరు ఉహద్ మరియు ఖందఖ్‌తో పాటు అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొను అదృష్టాన్ని పొందారు. వీరు 32వ హిజ్రిలో 70 సంవత్సరాల వయస్సులో పరమపదించారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 74, తుఫైల్ బిన్ హారిస్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

రెండవ అనుచరులు హజ్రత్ సులైం బిన్ అమ్రూ అన్సారి. వీరి తల్లి పేరు ఉమ్మే సులైం బిన్త్ అమ్రూ. వీరు ఖజ్‌రుక్ తెగకు చెందిన బనూ సల్మాకు చెందినవారు. మరి కొన్ని కథనాలలో వీరి పేరు సులైమాన్ బిన్ అమ్రూ అని కూడ పేర్కొనడం జరిగింది. వీరు ఉక్బాలో 70మంది అన్సారులతో కలసి బైఅత్ చేసిరి. బదర్ మరియు ఒహద్ యుద్ధాలలో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధంలో వీరు వీరమరణం పొందినారు. వీరి వెంట వీరి సేవకుడు అన్‌త్రా కూడ ఉండెను. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 545, సులైం బిన్ అమ్రూ(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

మరొక అనుచరులు హజ్రత్ సులైం బిన్ హారిస్ అన్సారి. వీరు కూడ ఖజ్‌రుజ్ తెగకు చెందిన బనూదీనార్ వంశానికి చెందినవారు. వీరు బనూ దీనారు వంశానికి బానిసయే అని కూడ వీరిని గూర్చి చెప్పుకుంటారు. అంతేగా వీరు హజ్రత్ జహాఖా గారి సోదరులని కూడ చెప్పుకుంటారు. మొత్తానికి మనకు దొరికిన ఆధారాల ప్రకారం వీరి గూర్చి రెండు రకాల కథనాలు గలవు. వీరు బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధంలో వీరమరణంను పొందు భాగ్యమును చేజిక్కించుకున్నారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 543, సులైం బిన్‌హారిస్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

మరొక అనుచరులు హజ్రత్ సులైం బిన్ మల్హాన్ అన్సారి. వీరి తల్లిగారి పేరు ములైక బిన్త్ మాలిక్. హజ్రత్ అనస్ బిన్ మాలిక్‌కు

హజ్రత్ సులైం బిన్ మల్హాన్ అన్సారి మేనమామ కాగా, హజ్రత్ ఉమ్మే హరామ్ మరియు హజ్రత్ ఉమ్మే సలీంలకు సోదరుడగును. హజ్రత్ ఉమ్మే హరామ్ హజ్రత్ ఇబాద్ బిన్ సామత్‌కు భార్య గాకా, హజ్రత్ ఉమ్మేసులైం హజ్రత్ అబూ తల్హా అన్సారికి భార్య. వీరి కుమారుడు హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవకునిగా ఉండేవారు. హజ్రత్ సులైం బిన్ మల్హాన్ అన్సారి బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో తన సోదరుడు హజ్రత్ హరామ్ బిన్ మల్హాన్‌తో కలసి పాల్గొనెను. వీరిరువురు బిఱరే మవూన ఘటనలో వీరమరణం పొందిరి. ( ఉసదుల్ ఘాబా సంపుటి2, పుట 546, సులైం బిన్ మల్హాన్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 2003).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసిన 36 నెలల తరువాత సఫర్ అనే మాసంలో బ ఇరే మవూనా వైపు హజ్రత్ ముస్జిర్ బిన్ అమ్రూ సాఇది నాయకత్వంలో ఒక యుద్ధం జరిగినది. ఆమిర్ బిన్ జాఫర్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి వారి(స)కి బహుమానం ఇవ్వాలని చూసిరి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దానిని తీసుకొనుటకు తిరస్కరించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఇస్లాం సందేశంను అందించిరి. అయినను వారు ఇస్లాంను స్వీకరించలేదు, తిరస్కరించలేదు. పైగా ఆమిర్ హుజూర్ (స) ఒకవేళ మీరు కొందరు అనుచరులను నా జాతి వద్దకు పంపినచో బహుశా వారు ఇస్లాంను స్వీకరించే అవకాశం ఉండుననే ఆకాంక్షను వెల్లడించెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నజద్ వారు నా అనుచరుకు నష్టం కల్గించెదరనే అనుమానం ఉన్నదని సమాధానము నిచ్చిరి. అందుకు అతడు ఒకవేళ అలా ఎవరైన నష్టం కల్గించుటకు ప్రయత్నించినచో నేను వారికి అభయమునిచ్చెదను. ఫలితముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 70 మంది ఖుర్ఆన్ కరస్తమైన అనుచరులను వారితో పంపిరి. హజ్రత్ ముస్జిర్ బిన్ అమ్రూ సఅదిని వారిపై నాయకునిగా నియమించిరి. గతంలో కూడ ఈ ఘటనను ప్రస్తావించడం జరిగింది. వీరందరు బనూ సులైంకు చెందిన లోయ మరియు బని ఆమిర్ మరియు బని సులైంల భూమిల మధ్యలో గల బ ఇరే మవూన అనే ప్రాంతానికి చేరుకోని,తమ గుడారాలను ఏర్పాటు చేసుకున్నారు, ఒంటెలను కట్టివేసారు. వారందరు ముందుగా హరామ్ బిన్ మల్హాన్ ద్వారా ఆమిర్ బిన్ తుఫైల్‌కు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశంను అందించిరి. కాని ఆమిర్ బిన్ తుఫైల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశమును చదవకుండానే హజ్రత్ హరామ్ బిన్ మల్హాన్‌పై దాడి చేసి వారిని హతమార్చెను. ఆ తరువాత ముసల్మానులను ఎదుర్కొనుటకు అతడు బనూ ఆమిర్ తెగవారిని పిలిచెను. కాని వారు అతనిని పిలుపును ఆమోదించలేకపోయిరి. ఆ తరువాత అతడు సులైం తెగకు చెందిన ఉసయ్య మరియు జక్వాన్, రిఅల్ తెగల వారిని సహాయం కొరకు పిలిచెను. ఆయా తెగల వారు అతని పిలుపును ఆమోదించి అతనినే తమ నాయకుడిగా ఎన్నుకొనిరి. హరామ్ తిరిగి రావాడానికి ఆలస్యం చేసినందున అతనిని వెదుకుతు ముసల్మానులు ముందుకు వచ్చిరి. కొంత దూరం వెళ్ళగానే వారిపై దాడి చేయుటకు వస్తున్నటువంటి సైన్యం వారికి తారసపడింది. ఆ విధముగా వారు ముసల్మానులను చుట్టుముట్టిరి. శత్రువులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికి, ముసల్మానులు వారితో యుద్ధం చేశారు, ఈ విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఆ యుద్ధంలో వీరమరణంను పొందారు. శత్రువులు హజ్రత్ సలీం బిన్ మల్హాన్‌ను మరియు హకీం బిన్ కిసాన్‌ను చుట్టుముట్టగా, వారిట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు మా సలాంలు చేర్చుటకు మాకు నీవు తప్ప మరెవరు కనిపించడం లేదు. కావున నీవే మా సలాంను వారి(స)కి అందించుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు జిబ్రయిల్ అలైహిస్సలం పూర్తిన ఘటనను గూర్చి వివరించి సలాంలు తెలుపగా హుజూర్ (స) వ అలైహిముస్సలాము అని సమాధానమిచ్చిరి. ముస్జిర్ బిన్ అమ్రూ అనుచరునితో శత్రువులు ఒకవేళ మీరు కోరినచో మేము మీకు రక్షణ కల్పించెదమని సలహానిచ్చిరి. అందుకు ఆ అనుచరులు వారి ప్రతిపాదనను తిరస్కరించి, వారితో యద్ధం చేసిరి. ముందుగా హజ్రత్ హరామ్ వీరమరణం పొందిరి. ఆతరువాత అనుచరులందరు వీరమరణం పొందారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. వారు వీరమరణం పొందుటకు ముందుకు వెళ్ళారు. అనగా వారు మరణం నోట్లోకి వెళ్ళారు. ఈ విషయాన్ని వారు కూడ గ్రహించారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 32, పుట 39-40, సిరియ ముస్జిర్ బిన్ అమ్రూ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1990) వారి వద్ద యుద్ధానికి కావలసిన పూర్తి ఆయుధాలు లేకున్నను ఎంతో వీరత్వంతో వారు పోడారారు, వాస్తవానికి వారు యుద్ధం చేయాలనే సంకల్పంతో బయలు దేరలేదు.

మరొక అనుచరులు హజ్రత్ సులైం బిన్ ఖైస్ అన్సారి. వీరి తల్లి పేరు ఉమ్మే సులైం బిన్త్ ఖాలిద్. వీరు హజ్రత్ హంజా (రజి) భార్య అయినా హజ్రత్ ఖ్వాల బిన్త్ ఖైస్ అన్సారి సోదరుడు. వీరు కూడ బదర్ , ఉహద్, ఖందఖ్ తోపాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. హజ్రత్ ఉస్మాన్ (రజి) ఖిలాఫత్ కాలంలో వీరు పరమపదించిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 545-546, సులైం బిన్ ఖైస్ అన్సారి (రజి).ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 2003).

మరొక అనుచరులు హజ్రత్ సాబిత్ బిన్ సఅలబ (రజి).వీరి పూర్తి పేరు కూడ సాబిత్ బిన్ సఅలబయే.వీరి తల్లి గారి పేరు ఉమ్మే అనాస్ బిన్త్ సఅద్. వీరు బనూ ఉజ్రా తెగకు చెందినవారు. వీరి తండ్రిగారైన సఅలబ బిన్ జైద్‌ను అల్ జిజ్అ అని కూడ పిలిచేవారు. ఈ పేరు వారి ధైర్య, సహసాలకు, పరాక్రమన శక్తిని చూసి పెట్టడం జరిగింది. ఈ కారణం చేతనే హజ్రత్ సాబిత్‌ను ఇబ్నుల్ జిజ్అ అని కూడ పిలుచేవారు. హజ్రత్ సాబిత్ బిన్త్ సఅలబ సంతానంలో అబ్దుల్లాహ్ మరియు హారిస్ అను ఇద్దరు కుమారులు గలరు. ఆ పిల్లల తల్లి ఉమామ బిన్త్ ఉస్మాన్. హజ్రత్ సాబిత్ 70 మంది అన్సారులతో కలసి రెండవ బైఅత్ అక్బాలో బైఅత్ చేసిరి. బదర్ మరియు ఉహద్ యుద్ధాలతో పాటు ఖందఖ్, సులహ్ హుదేబియా, ఖైబర్, మక్కా విజయం, తాయిఫ్ యుద్ధాలలో కూడ పాల్గొనిరి. చివరికి వారు తాయిఫ్ యుద్ధంలో వీరమరణం పొందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 428-429. ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1990).

మరొక అనుచరులు హజ్రత్ సమాక్ బిన్ సఅది. వీరి తండ్రి సఅది బిన్ సఅలబ. వీరు హజ్రత్ నుఅమాన్ బిన్ బషీర్‌కు తండ్రి కాగా, హజ్రత్ బషీర్ బిన్ సఅద్‌కు సోదరులగుదురు. వీరు బదర్ యుద్ధంలో తన సోదరుడు హజ్రత్ బషీర్‌తో కలసి పాల్గొనెను. ఉహద్ యుద్ధంలో కూడ పాల్గొన్నారు. వీరు ఖజ్‌రజ్ తెగకు చెందినవారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 552, సమాక్ బిన్ సఅది(రజి), ప్రచురణ దారుల్ కుతుబుం ఇల్మియత్ బెహారూత్ 2003).

మరొక అనుచరులు హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ రియాబ్. అందరికన్న ముందు మక్కాలో ఇస్లాం స్వీకరించిన ఆరుగురిలో హజ్రత్ జాబిర్‌కూడ ఒకరు. హజ్రత్ జాబిర్ (రజి) బదర్ , ఉహద్, ఖందఖ్ మరియు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 431, జాబిర్ బిన్ అబ్దుల్లాహ్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్

బెహ్రూత్ 1990).

మొదటి ఉక్బా బైఅత్ కన్న ముందు అన్సార్‌లకు చెందిన ఆరుగురు వ్యక్తులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మక్కాలో కలిసిరి. ఆ ఆరుగురు అనుచరులు ఇలా గలరు. అసద్ బిన్ జరార, ఔఫ్ బిన్ హారిస్, రాఫిఅ బిన్ మాలిక్ బిన్ అజ్లాన్, ఖత్బా బిన్ ఆమిర్ బిన్ హదీద, ఉక్బా బిన్ ఆమిర్ నాబి, మరియు జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ రియాబ్. వీరందరు ఇస్లాంను స్వీకరించిరి. వీరు తిరిగి మదీనాకు వచ్చిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి మదీనా వారికి తెలియపర్చిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 492, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

ఈ కథనానికి చెందిన పూర్తి వివరణ గతంలో ఉఖ్బా బిన్ ఆమిర్ నాబి ప్రస్తావనలో వివరించడం జరిగింది. కావున ఇక్కడ కూడ నేను కేవలం సంక్షిప్తగా మాత్రమే ఆ కథనాన్ని మీ ముందు ప్రస్తావించెదను. వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి వీడ్కోలు తీసుకుంటున్న సమయంలో. మా పరస్పర యుద్ధాలు మమ్ములను చాలా బలహీనులను చేసినవి. మాలో పరస్పరం విభేదాలు చాలా గలవు. మేము యస్రబ్‌కు చేరుకొని మా సోదరులకు ఇస్లాంను గూర్చి ప్రచారం చేయుదుము. మీ సందేశం ఫలితముగా, మా ప్రచారం ఫలితముగా అల్లాహ్ తాలా మరల మా అందరిని ఏకం చేయునని మేము భావిస్తున్నాము. మేమందరం ఏకమైనచో మీకు అన్ని విధాలుగా సహకరించుటకు మేము ప్రయత్నించెదమని విన్నవించుకొనిరి. మొత్తానికి వీరు యస్రబ్‌కు తిరిగి వెళ్ళారు, ఫలితముగా అక్కడ ఇస్లాంను గూర్చిన ప్రచారం కొనసాగించడం మొదలు పెట్టారు. ఈ సంవత్సరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యస్రబ్ వారి బహిరంగ వేడుకోలును చూసి ఈ బైఅత్ చేసిన ఆరుగురు సత్యవంతుల పరిస్థితి ఎలా ఉంటుందో?,యస్రబ్‌లో వీరు సఫలీకృతులవుతారా?, ఏదేని నమ్మకం ఉంటుందా? ఉండదా? అని ఒక విధముగా భయంతో మరో విధముగా నమ్మకంతో ఎదురుచూస్తూ జీవితం గడిపిరి. ఎందుకనగా ఇతర ప్రాంతాలలో వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూర్తిగా తిరస్కరించడమే గాకుండా శత్రుత్వంలో కూడ హద్దులో మీరిపోయిరి. మక్కా ప్రజలు మరియు తాయిఫ్ నాయకులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును పూర్తిగా ఖండించిరి. ఇతర తెగల వారు కూడ వీరిని అనుసరిస్తూనే ఒక్కొక్కరు తిరస్కరిస్తూ వస్తున్నారు. కావున వారు చేసిన బైఅత్ వలన మదీనాలో కొంత మెరకు ఒక ఆశ ఏర్పడడం జరిగింది. కాని ఈ విషయంలో పూర్తి నమ్మకం లేకుండెను. ఈ ఆరుగురు సత్యవంతుల వలన ఏర్పడినటువంటి ఆశాకిరణం ఒకవేళ వారికి ఎదురుగా శత్రువు నిలిచినచో వారు ఆ బాధలను, కష్టాలను ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉంటారో లేదో కూడ తెలియని ఆందోళనకరమైన పరిస్థితి.

మొత్తానికి వీరు అక్కడికి చేరుకున్నారు. ప్రచారం కూడ మొదలు పెట్టారు. ఆ సమయంలో మక్కా వారి నుండి శత్రుత్వం మరియు వ్యతిరేకత రోజురోజుకు పెరుగుతూనే పోసాగింది. పైగా ఇస్లాంను పూర్తిగా అంతమొందించుటకు ఇదే చక్కటి అవకాశమని కూడ మక్కా వాసులు భావించుకోసాగారు. ఎందుకనగా ఒకవేళ మక్కా నుండి ఇస్లాం బయటికి వెళ్ళి, ఇతర ప్రాంతాలలో వ్యాపించినచో దానిని అంతమొందించడం కష్టతరమగును. అందువలనే మక్కా వాసులు తమ వ్యతిరేకతను కూడ పూర్తి స్థాయిలో పెంచుతూ పోయారు. అయినా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి (స) స్వచ్ఛమైన అనుచరులు, ఎవరైతే బైఅత్ చేశారో, ఇస్లాంను స్వీకరించారో వారొక గుట్టగా స్థిరముగా నిలిచారు. ఏ విషయము కూడ వారిని ఇస్లాం బోధనల నుండి, ఇస్లాం ధర్మము నుండి, ఏకేశ్వరోపాసనం నుండి దూరం చేయలేక పోయాయి. మొత్తానికి ఆ కాలమును ఇస్లాం ధర్మము కొరకు అతి క్లిష్టమైన కాలముగా చెప్పుకోవచ్చును. మదీనాకు ప్రజలు తిరిగి వెళ్ళిపోయారు, వారి వలన ఎలాంటి సమాచారం లభిస్తుందో అని ఒక ప్రక్కకు ఆందోళన కలుగగా మరో ప్రక్కకు కొంత నమ్మకం కూడ కలుగ సాగింది.

తదుపరి సంవత్సరం ఒక బృందం హజ్ యాత్ర కొరకు మక్కాకు వచ్చినది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ఉత్సాహంతో తమ గృహము నుండి మనాకు చేరువలో ఉన్నటువంటి అక్బా ప్రాంతానికి చేరుకొని అటుఇటు చూడసాగిరి. అనుకోకుండా హుజూర్ (స) దృష్టి యస్రబ్ నుండి వచ్చిన ఒక చిన్న బృందంపై పడింది. వారు కూడ హుజూర్ (స)ను చూడగానే వెంటనే గుర్తుపట్టిరి. ఎంతో స్వచ్ఛతతో, అభిమానంతో ముందుకు వచ్చి హుజూర్ (స)ను కలుసుకొనిరి. వారిలో 5గురు వ్యక్తులు గతంలోనే బైఅత్ చేసి వెళ్ళినవారు గలవారు. మరో ఏడుగురు క్రొత్తవారు. వీరు ఔస్ మరియు ఖజ్‌రజ్ అను రెండు తెగలకు చెందినవారు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని తీసుకొని ఇతరులకు కనిపించకుండా ఉండుటకు ఒక లోయవైపుకు తీసుకవెళ్ళిరి. 12 మందితో వచ్చినటువంటి ఈ బృందం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు యస్రబ్ వాతవరణమును గూర్చి పూర్తిగా వివరించిరి. ఆ తరువాత వారందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తముపై క్రమముగా బైఅత్ చేసిరి. ఈ బైఅత్‌యే యస్రబ్‌లో ఇస్లాం స్థాపనకు పునాది రాయిగా మారినది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఈ విధముగా బైఅత్ తీసుకొనిరి. మేము దేవుడిని అక్కడే అని భావిస్తాము. అన్యారాధన చేయము. దొంగతనం చేయము. వ్యభిచారపు అంచులకు కూడ వెళము. హత్యల నుండి దూరము ఉండెదము. ఎవరిని కూడ నిందించము. ప్రతి సత్కార్యములో మేము మీమ్ములను అనుసరించెదము. బైఅత్ చేసిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇట్లనిరి. చూడండి ఒకవేళ మీరు నీతిగా, నిజాయితిగా, పటిష్టముగా, పట్టుదలతో మీరు చేసిన వాగ్దానాలను నెరవేర్చినచో అల్లాహ్ తాలా మీకు స్వర్గమును ప్రసాదించును. ఒకవేళ వెనుకడుగు వేసినచో మీ వ్యవహారం దేవుడు చూసుకొనును. అతడు కోరుకున్న విధముగా మీతో వ్యవహరించును. (సేకరణ సీరత్ ఖాతమున్నబీయిన్ రచయిత మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 222-224).

మొత్తానికి వారు తమ వాగ్దానాన్ని నెరవేర్చి చూపినారు. కేవలం నెరవేర్చడమే కాకుండా దాని ఉన్నత ప్రామాణికము వరకు చేరుకున్నారు. ఆ తరువాత మదీనాలో ఏ విధముగా ఇస్లాం వ్యాపించిందో మనము చూడవచ్చును.

మరల నేను హజ్రత్ మున్జిర్ బిన్ అమ్రూ బిన్ ఖునైస్ అను అనుచరుని గూర్చి ప్రస్తావించెదను. వీరికి **ముఅనిఖ్ లియమూతు** లేదా **మునిఖ్ లిల్ మౌతి** అను భిరుదు గలదు. అనగా ముందుకు వెళ్ళి మరణంను కౌగిలించుకోవడం. వీరి పేరు మున్జిర్ కాగా వీరి తండ్రి పేరు అమ్రూ. వీరు ఖజ్‌రజ్ తెగకు చెందిన బనూ సఅద కుటుంబానికి చెందినవారు. బైఅత్ ఉక్బాలో వీరు పాల్గొన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మున్జిర్ బిన్ అమ్రూను మరియు హజ్రత్ సఅద్ బిన్ ఉబాదను వారి తెగ అయినటు వంటి బనూ సఅదకు నాయకులుగా నియమించిరి. అనగా పర్యవేక్షకులుగా లేదా అధికారులుగా నియమించిరి. అజ్ఞాన కాలంలో కూడ హజ్రత్ మున్జిర్ విద్యాభ్యాసం కొనసాగించారు. మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మున్జిర్ మరియు హజ్రత్ తులైబ్ బిన్ అమ్రూ మధ్యలో సోదరత్వంను ఏర్పర్చిరి. హజ్రత్ మున్జిర్ (రజి) బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొనిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 5, పుట 258, ప్రచురణ దారుల్

కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

హజ్రత్ మున్జిర్ బిన్ అమ్రూను గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఇలా వ్రాసారు. " వీరు ఖజ్‌రజ్ తెగకు చెందిన బనూ సఇదకు చెందినవారు. సూఫీ తత్వపు స్వభావం గలవారు. బిఇరే మవూన ఘటనలో వీరమరణం పొందిరి. " (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) పుట 232).

బిఇరే మవూన ఘటనను గూర్చి గతంలో ఇతర అనుచరుల ప్రస్తావన విషయంలో ప్రస్తావించడం జరిగింది. హజ్రత్ ముంజిర్ బిన్ అమ్రూను గూర్చి గల ఈ ఘటనను సీరత్ ఖాతమున్నబీయ్యీన్ ఆధారముగా సంక్షిప్తముగా తెలియపర్చెదను.

సులైం మరియు ఘత్ఫాన్ అనే తెగలు మధ్య అరబ్‌లోని నజద్ ప్రాంతములో నివాసం ఉండేవి. మక్కాకు చెందిన ఖురైష్‌లతో కలసి ముసల్మానులకు వ్యతిరేకముగా కుట్రలకు కుతంత్రాలకు పాల్పడేవారు. ఇస్లాం ఏ విధముగా అంతమొందించాలనే విషయంలో వీరు మక్కాకు చెందిన ఖురైష్‌లతో కలసి పన్నాగాలు చేసేవారు. నెమ్మది నెమ్మదిగా వారి అల్లరులు రోజురోజుకు హెచ్చుమీరుతుండేవి. నజద్ ప్రాంతము పూర్తిగా ఇస్లాం వ్యతిరేకతలో విషము వెల్లబుచ్చుచుండెను. దాని ప్రభావం చుట్టు ప్రక్కల వారిపై కూడ పడుచుండెను. ఆ కాలంలోనే మధ్య అరబ్‌కు చెందిన బనూ అమిర్ తెగ నాయకుడు అబూ బరఅ ఆమిరి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకొనుటకు వచ్చెను. ఇంతకు ముందు కూడ ప్రస్తావించాను. ఎంతో మృదువుగా హుజూర్ (స) వారికి ఇస్లాంను గూర్చి ప్రచారం చేసిరి. అతడు కూడ చూడడానికి ఎంతో ఆసక్తిగా హుజూర్ (స) ప్రచారంను ఆలకించెను. కాని ఇస్లాంను స్వీకరించలేదు. మరల పైన తెల్పినట్లుగా అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు విన్నవించుకొనెను. మీరు మా తెగల వారికి ఇస్లాం ప్రచారం చేయుట కొరకు కొంత మంది మీ అనుచరులను పంపగలరు. నజద్ ప్రజలు మీ ప్రచారంను తిరస్కరించరనే నమ్మకం కూడ నాకు గలదని కూడ ఆశాభావంను వ్యక్తపర్చెను. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నజద్ ప్రాంతవాసులపై నాకు ఎలాంటి నమ్మకం లేదని సమాధానమిచ్చిరి. అబూ బరఅ మరల ఇట్లనెను. ఈ విషయంలో మీరు ఏ మాత్రం ఆందోళన చెందకండి. నాతో వచ్చువారికి నేను తప్పకుండా రక్షణ కల్పించెదను. అబూ బరఅ ఒక తెగకు చెందిన నాయకుడు పైగా ప్రభావశీలుడు కావున అతడు ఆశాభావం వ్యక్తపర్చగానే హుజూర్ (స) ఎంతో నమ్మకంతో అనుచరులను వారి వెంట పంపిరి.

హజ్రత్ మియాం బషీర్ అహ్మద్ గారు ఈ విధముగా వ్రాసిరి. చరిత్రలో ఈ విధముగా పొందుపర్చబడింది. కాని బుఖారిలో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. బనూ సులైం తెగకు చెందిన రిఅల్ మరియు జక్వాన్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఇస్లాంను గూర్చి సదభిప్రాయమును వ్యక్తపర్చుతూ ఇస్లాంకు వ్యతిరేకముగా ఉన్నటువంటి వారి నుండి తమకు సహాయము నందించమని కోరడమైనది. ఎలాంటి సహాయం అనే విషయంలో ఇక్కడ వివరణ లేదు. అది సైనిక పరమైన సహాయమా? లేకా ప్రచార పరమైన సహాయమా? అనేది తెలియదు. మొత్తానికి వారు సహాయము కొరకు కొంత మందిని పంపమని వేడుకొనిరి. అందువలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పైన తెల్పినట్లుగా ఈ బృందాన్ని పంపినారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఈ విధముగా వ్రాసారు. దురదృష్టం కొద్ది బిఇరే మవూన ఘటనను గూర్చి బుఖారిలో కూడ కొన్ని విషయాలు ఇతర విషయాలతో కలసిపోయాయి. రెండు కథనాల సారంశము కలసిపోయినది. అందుకే చారిత్రక పుస్తకాలలో మరియు బుఖారి కథనాల ద్వారా వాస్తవం ఏమిటనే విషయం సరిగా వెల్లడి కాలేక పోయింది. అందువలనే వాస్తవం పూర్తిగా బయటకు రాలేకపోయింది. మొత్తానికి వారు ఈ విషయంలో కొంత వరకు పరిష్కారంను అన్వేషించారు. మొత్తానికి ఆం హ్రజ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇంతగా నమ్మకం కుదిరినచో తప్పకుండా రిఅల్ జక్వాన్ తెగలకు చెందిన ప్రజలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినట్లు, ఆపై కొందరు అనుచరులను తమ వెంట పంపమని కోరినట్లు కూడ అర్థమవుతుంది. మరల వారిట్లు వ్రాసిరి. ఒకవేళ రెండు కథనాలు భిన్నముగా ఉన్నచో వాటిని అర్థం చేసుకొనుటకు ఒక కథనానితో మరొక కథనానికి ఎలాంటి సంబంధం ఉన్నదనే విషయాన్ని ముందుగా గ్రహించాలి. లేదా ఏ విధముగా వాటిని ఒకే అంశంనకు అనుగుణముగా తీసుకరావలెనని ఆలోచించాలి. కావున ఈ రెండు కథనాల అంశంను ఈ విధముగా అర్థం చేసుకోవచ్చును. రిఅల్ మరియు జక్వాన్ తెగలతో కలసి అబూ బరఅ అమిరి అనే నాయకుడు కూడ వచ్చిఉంటాడు. అతడే వారి తరుపున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మాట్లాడి ఉండవచ్చును. కావున చరిత్రలో పొందుపర్చినట్లు నజద్ వారి విషయంలో నాకు నమ్మకంలేదని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమానంను వ్యక్తపర్చడం, అందుకు ఈ విషయంలో మీరు ఎలాంటి ఆందోళన చెందకుము అని నమ్మకం కలిగించడం, నేను వారికి అభయమునిస్తానని ప్రకటించడం, మీ అనుచరులకు ఎలాంటి కష్టం కలుగదని తెలుపడం వంటి వాటిని చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖచ్చితముగా ఈ విషయంలో ఆందోళన చెందే ఉంటారు.

మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి నాలుగ సంవత్సరపు సఫర్ మాసంలో ముంజిర్ బిన్ అమ్రూ అన్సారి నాయకత్వంలో అనుచరుల ఒక బృందాన్ని పంపించడం జరిగింది. వీరందరు అన్సారులే (మదీనా వాసులు), పైగా వీరు 7 మంది వరకు గలరు, అందరు ఖుర్ఆన్ కఠంస్తం చేసినవారే.ఒక బావి వలన దానికి బిఇరే మవూన అని పేరు పడిన ఆ ప్రాంతము వరకు వీరు చేరుకోగానే వీరిలో ఒకరైన హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) మేనమామ గారైన హజ్రత్ హరామ్ బిన్ మిల్హాన్ (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధిగా ఇస్లాం సందేశమును అందించుటకు అమిర్ తెగ నాయకులు అబూ బరఅ అమిరి యొక్క అన్న కుమారుడు అమ్రూ బిన్ తుఫైల్ వద్దకు వెళ్ళిరి. మిగిలిన అనుచరులు అక్కడే ఉండిరి. హజ్రత్ హరామ్ బిన్ మిల్హాన్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాయబారిగా ఆమిర్ బిన్ తుఫైల్ మరియు వారి మిత్రుల వద్దకు వెళ్ళినప్పుడు వారు కపటంతో ముందుగా స్వాగతం పలికిరి. అందువలన వారు నమ్మకంతో అక్కడే కూర్చొని వారికి ఇస్లాంను గూర్చి ప్రచారం చేయడం ప్రారంభించిరి. ముందుగా తెల్పినట్లుగా వారిలో కొందరు ఒక వ్యక్తికి సైగలు చేసిరి. అతడు వెనుక నుండి బర్ఫీతో దాడి చేసి వారిని హతమార్చెను. ఆ సమయంలో హజ్రత్ హరామ్ బిన్ మిల్హాన్ నోటి వెంట అల్లాహ్ అక్బర్, ఫుజ్‌తు వ రబ్బిల్ కఅబతి. అనగా అల్లాహ్ గొప్పవాడు. కఅబ దేవుని ప్రమాణం నేను విజయాన్ని సాధించా. అమ్రూ బిన్ తుఫైల్ కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాయబారిని హతమార్చడంతోనే సరిపుచ్చుకోలేదు. మిగిలిన ముసల్మానులను కూడ హతమార్చుటకు తన తెగకు చెందిన బనూ అమిరి ప్రజలకు రెచ్చగొట్టెను. కాని వారు అందుకు అంగీకరించలేదు. ఇక్కడ మరొక విషయం ప్రస్తావించడం జరిగింది. మేమూ అబూ బరఅ బిన్ అమిరి అధీనంలో ఉంటూ ముసల్మానులపై దాడి చేయలేమని తెల్పిరి. ఎందుకనగా అబూ బరఅ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నేను వారికి అభయమునిస్తానని ప్రకటించిరి. కావున వారు అభయమునిచ్చిన తరువాత మేము ఎలా వారిపై దాడి చేయుదుమని ఆ తెగల వారు తిరస్కరించిరి.

ఆ తరువాత ఆమిర్ సులైంకు చెందిన ఇతర తెగల వారైన బనూ రిఅల్, జక్వాన్ మరియు ఉసయ్య వంటి తెగలవారిని బుఖారి కథనాల ప్రకారం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు బృందముగా వెళ్ళిన వారిని తమ వెంట తీసుకొని వీరందరు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నటువంటి ఆ చిన్న బృందంపై, నిస్సహాయ బృందంపై ఒక్కసారిగా దాడి చేసిరి. ముసల్మానులు ఆయా తెగలవారు క్రూరంగా రావడాన్ని చూసి మాకు మీతో ఎలాంటి వైరము లేదని, మేము యుద్ధం చేయడానికి రాలేదని, మేము కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధులుగా ఒక పనిపై వచ్చామని, మీతో పోరాటం చేయాలనే ఆలోచనే మాకు లేదని ఎంత తెల్పినను వారు పట్టించుకోకుండా అందరిని హతమార్చెను. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 517-519, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి))

చరిత్రలో ఈ విధముగా పొందుపర్చడం జరిగింది. జిబ్రహీల్ అలైహిస్సలాం బ ఇరే మవూన సంఘటనను గూర్చి తెలుపగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మన్జిర్ బిన్ అమ్రూను గూర్చి ఆనిక లిల్ మౌత్ అని తెలిపిరి. అనగా హజ్రత్ మున్జిర్ బిన్ అమ్రూ ఒక వీరమరణం మిగిలినదని తెలిసికూడ తన తోటివారిని అక్కడికి తీసుకవెళ్ళి పోరాడి చివరికి వీరమరణంను పొందిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 5, పుట 258, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

హజ్రత్ మున్జిర్ బిన్ అమ్రూతో శత్రువులు ఒకవేళ నీవు కోరుకున్నచో మేము మీకు శరణమిచ్చెదమని అవకాశంనిచ్చిరి. కాని మున్జిర్ (రజి) వారి శరణంను స్వీకరించకుండా తిరస్కరించిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 5, పుట 258-259, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996).

హజ్రత్ సుహైల్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ ఉసయ్యద్‌కు మున్జిర్ బిన్ అబి ఉసయ్యద్ అనే కుమారుడు జన్మించినప్పుడు వారిని నబీయేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి తీసుకవచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బాలుడిని తమ తోడలపై కూర్చోబెట్టుకొనిరి. ఆ సమయంలో అబూ ఉసయ్యద్ ఆ సమావేశంలోనే కూర్చొని ఉండిరి. అంతలోనే అనుకోకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదో ఒక పనిలో లీనమైపోయారు. హజ్రత్ ఉసయ్యద్ సైగలు చేయగా అక్కడ ఉన్నటువంటి మరికొందరు అనుచరులు అబు ఉసయ్యద్‌ను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తొడలపై నుండి తీసుకొని వెళ్ళిపోయిరి. పని పూర్తి అయిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బాలుడు ఎక్కడ అని ప్రశ్నించిరి. అందుకు అబూ ఉసయ్యద్ ఓ రసూలుల్లాహ్! మేము అతనిని ఇంటికి పంపించాము అని సమాధానిమ్మిరి. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి మీరు ఏ పేరు పెట్టారని ప్రశ్నించిరి. అందుకు అబూ ఉసయ్యద్ ఫలాన పేరని సమాధానమిచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పేరు తొలగించి మున్జిర్ అని నామకరణం చేయమని ఆదేశించిరి. ఆ విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ రోజు వారికి మున్జిర్ అని నామకరణం చేసిరి. ఈ మున్జిర్ మనము ప్రస్తావించుకొనుచున్న మున్జిర్ కాదు. విశ్లేషకులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బాలునికి మున్జిర్ అని నామకరణం చేయుటలో గల ముఖ్యోద్దేశం ఈ విధముగా తెల్పిరి. హజ్రత్ అబూ ఉసయ్యద్ పిన్నాన్న పేరు కూడ మున్జిర్ బిన్ అమ్రూయే. ఈ అనుచరుడే బ ఇరే మవూన ఘటనలో అమరులైనారు. అబూ ఉసయ్యద్ పిన్నాన్న పేరు మున్జిర్ బిన్ అమ్రూ. బ ఇరే మవూనలో అమరులైన వారు అబూ ఉసయ్యద్ పిన్నాన్న. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ బాలుడు కూడ తన పిన్నాన్న వలే మంచి ప్రయోజకుడు కావలెననే ఆకాంక్షతో ఈ పేరు పెట్టడం జరిగింది. (సహి బుఖారి కితాబుల్ అదబ్, బాబ్ తహవీలుల్ ఇస్మ్, ఇలా ఇస్మిల్ హసనా. హదీస్ 6191) ఇది కూడ కావచ్చును లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రియమైన అనుచరుల నామమును చిరస్మరణీయముగా ఉంచుట కొరకు కూడ వారి సన్నిహిత బంధువుల నామమును వారి పిల్లలకు పెట్టేవారు.


హజ్రత్ ముఅబద్ బిన్ అబ్బాద్ అను మరొక అనుచరులు గలరు. అబూ ఉమైజ వీరి మరో నామము. వీరి తండ్రి పేరు అబ్బాద్ బిన్ ఖుషైర్. హజ్రత్ ముఅబద్ బిన్ అబ్బాద్ మరో పేరు మఅబద్ బిన్ ఉబాద మరియు మఅబద్ బిన్ అమ్మార అని కూడ పేర్కొనడం జరిగింది. వీరు ఖజ్‌రజ్ తెగకు చెందిన బనూ సలీం బిన్ ఘనమ్ బిన్ ఔఫ్‌కు చెందినవారు. కొందరి దృష్టిలో వీరికి అబూ ఖుమైస, అబూ ఉసైమ అనే బిరుదులు కూడ గలవు. వీరు బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 5, పుట 211-212, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).


మరొక అనుచరులు హజ్రత్ ముఅబుద్ బిన్ ఇబాద్. వీరి భిరుదు అబూ హుమైజ. వీరి తండ్రి పేరు ఉబాద్ బిన్ ఖషీర్. వీరు ఖజ్‌రుజ్ తెగకు చెందిన బనూ సలం బిన్ ఘనం బిన్ ఔఫ్ కుటుంబానికి చెందిన వారు. వీరు బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు.

మరొక అనుచరులు హజ్రత్ ఉబై బిన్ ఉబై జగ్బా అన్సారి. వీరి తండ్రి గారి పేరు సన్నాన్ బిన్ సబీహ్. వీరు హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలంలో పరమపదించిరి. వీరు అన్సార్ వర్గానికి చెందిన జహీన తెగకు చెందినవారు. బదర్, ఉహద్ ఖందఖ్ మరియు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని మరియు హజ్రత్ బస్‌బస్ బిన్ అమ్రూను బదర్ యుద్ధానికి ముందు అబూసుఫ్యాన్ బృందాన్ని గూర్చిన సమాచారాన్ని తెలుసుకొని రావడానికి పంపినారు.

మరొక అనుచరులు హజ్రత్ రబిఅ బిన్ అయాస్. వీరు అన్సార్ వర్గానికి చెందిన ఖజ్‌రుజ్ తెగకు చెందిన బనూ లూజాన్‌కు చెందినవారు. బదర్ యుద్ధంలో తన సోదరులు వర్ఖా బిన్ అయాస్ మరియు అమ్రూ బిన్ అయాస్‌లతో కలసి పాల్గొనెను. ఉహద్ యుద్ధంలో కూడ వీరు పాల్గొన్నారు.

మరొక అనుచరులు హజ్రత్ ఉమైర్ బిన్ ఆమిర్ అన్సారి. వీరికి అబూ దావూద్ అను భిరుదు గలదు. వీరి తండ్రి పేరు ఆమిర్ బిన్ మాలిక్. బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి.



మరొక అనుచరులు హజ్రత్ సఅద్ బిన్ ఖౌలా. వీరు బనూ కల్బ్ తెగకు చెందినవారు. వీరు హజ్రత్ హాతిబ్ బిన్ అబి బల్తాహ్ యొక్క స్వతంత్ర బానిస. హజ్రత్ హాతిబ్ బిన్ అబి బల్తాహ్ వీరి పట్ల ఎంతో ప్రేమానురాగాలతో, వ్యవహరించేవారు. వీరు బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొనిరి. ఉహద్ యుద్ధంలో వీరు వీరమరణం పొందారు. హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ సఅద్ (రజి) కుమారుడైన అబ్దుల్లాహ్ బిన్ సఅద్‌కు ఇతర అన్సారులతో పాటు పించన్‌ను ఏర్పాటు చేసిరి.

మరొక అనుచరులు హజ్రత్ అబూ సన్నాన్ బిన్ ముహసన్. విరి తండ్రి గారి పేరు ముహసన్ బిన్ హర్సాన్. హజ్రత్ అబూ సన్నాన్ బిన్ ముహసన్ హజ్రత్ అక్కాషా బిన్ ముహసన్ సోదరులు. బదర్ , ఉహద్, ఖందఖ్ యుద్ధాలలో పాల్గొన్నారు. బైఅత్ రిజ్వాన్‌లో పాల్గొన్నారు.రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖురైజాను ముట్టడి చేసిన సమయంలో హజ్రత్ అబూ సన్నాన్ బిన్ ముహసన్ పరమపదించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని ఖురైజా సమాదులలోనే సమాధి చేసిరి.

మరొక అనుచరులు హజ్రత్ ఖైస్ బిన్ అస్కన్ అన్సారి. హజ్రత్ ఖైస్ బిన్ అస్కాన్ గారి తండ్రి పేరు సకన్. వీరు బదర్ మరిము ఉహద్, ఖందఖ్‌లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో పవిత్ర ఖుర్ఆన్‌ను సమకూర్చిన వారిలో వీరు ఒకరని చెప్పుకుంటారు.

హజ్రత్ ఖైస్ (రజి) జసర్ రోజున వీరమరణం పొందారు. హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలంలో ఈరానీయులతో జరిగిన యుద్ధంలో ఫరాత్ నదిపై నిర్మించబడిన వంతెన వలన ఈ యుద్ధానికి జసర్ అని నామకరణం చేయడమైనది.

మరొక అనుచరులు అబుల్ యసీర్ కఅబ్ బిన్ అమ్రూ. వీరి తండ్రి పేరు అమ్రూ బిన్ అబాద్. తల్లి పేరు నసీబ బిన్త్ అజ్‌హర్. వీరు బనూ సల్మా తెగకు చెందినవారు. వీరు బైఅత్ ఉక్బాలో పాల్గొన్నారు. బదర్ యుద్ధంతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో కూడ పాల్గొన్నారు. సఫైన్ యుద్ధంలో హజ్రత్ అలి (రజి)తో కలసి పాల్గొనిరి. బదర్ యుద్ధ సమయంలో వీరు హజ్రత్ అబ్బాస్ (రజి)ను బంధించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయమును ప్రస్తావిస్తూ నిశ్చయముగా ఒక శక్తివంతుడైన దేవదూత నీకు సహకరించెనని కొనియాడిరి.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) సీరత్ ఖాతమున్నబీయిన్‌లో ఈ విధముగా రచించారు. ఇబాద విన్ వలీద్ ఈ విధముగా ఉల్లేఖించిరి. మేము ఒకసారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులైన అబుల్ యసీర్‌ను కలిసాము. ఆ సమయంలో వారి వద్ద వారి ఒక సేవకుడు గలడు. అబుల్ యసీర్(రజి) శరీరంపై ఒక మందపాటి దుప్పటి మరియు యమన్ దేశపు ఒక దుప్పటి గలదు. అదే విధముగా వారి సేవకుని శరీరంపై కూడ ఒక మందపాటి దుప్పటి మరియు యమన్ దేశపు ఒక దుప్పటి గలదు. అబుల్ యసీర్(రజి) తో మేము పిన్నాన్న నీ వద్ద నున్న మందపాటి దుప్పటిని నీ సేవకునికి ఇచ్చి అతని వద్ద ఉన్నటువంటి యమన్ దుప్పటిని నీవు తోసుకోవచ్చును కదా? ఫలితముగా మీ వద్ద ఒకే రకానికి చెందిన దుప్పట్లు ఉండేవని ప్రశ్నించితిమి. అందుకు హజ్రత్ అబుల్ యసీర్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాకు మీరు తినునదే మీ సేవకులకు తినిపించుము, మీరు త్రాగునదే మీ సేవకులకు త్రాగించుము, మీరు దరించునవే మీ సేవకులకు ధరించుటకు ఇవ్వుమని ఆదేశించిరి. కావున నేను పరలోకమున నా పుణ్యం తగ్గుట కంటే ఈ ప్రాపంచిక సిరి సంపదలలోనే నా సేవకులకు సగ భాగమునిచ్చుటకు అధికానందమును కల్గి ఉన్నానని సమాధానమిచ్చిరి.

హజ్రత్ అబుల్ యసీర్ ఇట్లు ఉల్లేఖించిరి. బనూ హర్రామ్‌కు చెందిన ఒక వ్యక్తినాకు బాకీ చెల్లించవలసి యుండెను. ఒకరోజు నేను అతని వద్దకు వెళ్ళగా అతడు నా అలికిడి విని దాక్కున్నాడు. నేను అతనిని నీవు ఎక్కడున్నావో నాకు తెలుసు కావున బయటికి రమ్ముఅని పిలిచాను. అందుకు అతడు బయటికి వచ్చి దేవుని ప్రమాణం! నేను అబద్ధమాడుట మరియు తప్పుడు వాగ్దానాలు చేయు విషయంను గూర్చి భీతిల్లుచున్నానెను. అందుకు నేను నిజముగా నీవు అల్లాహ్ ప్రమాణంగా ఈ విషయాన్ని ప్రకటిస్తున్నావా? అని అడిగాను. అందుకు అతడు అవునని సమాధానమిచ్చెను. అప్పుడునేను బాకీ తీర్పు కాగితంను నేను అక్కడే చింపివేశాను. ఆ తరువాత అబుల్ యసీర్ మరల ఇట్లు తెల్పిరి. ఎవరైన ఇబ్బందులలో ఉన్నవారికి అవకాశం కల్పించినచో, లేదా అతని ఆర్థిక భారంను దూరం చేసినచో, అల్లాహ్‌తాలా అట్టి వారికి తన నీడలో చోటునిచ్చునని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి. కావున నేను నీ ఈ ఆర్థిక భారంను దూరం చేయుచున్నాను. ఎందుకనగా నేను అల్లాహ్ తాలా నీడను కోరుకుంటున్నాను. దైవభీతి, దైవభక్తికి ఇదొక ఉదాహరణ.

హజ్రత్ అబుల్ యసీర్ అహదీసులను ప్రస్తావించు విషయంలో చాలా జాగ్రత తీసుకునేవారు. హదీసులు వినుపించు సమయంలో వారి కన్నులపై, చెవులపై చేతులు పెట్టుకొని ఈ కన్నులు ఈ సందర్భాన్ని చూశాయి, ఈ చెవులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాక్యాలను ఆలకించాయిని తెలుపేవారు. వీరు 55వ హిజ్రిలో అమీరే ముఅవియా కాలంలో పరమపదించిరి.

వీరు అనుచరులు, అద్భుత విశిష్టతలు గలవారు, వీరే మనకు అల్లాహ్ తాలాతో విధేయతను ప్రదర్శించు ఉదాహరణను చూపినారు, దైవభీతి విధానాన్ని నేర్పినారు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాక్యాలను మనస్ఫూర్తిగా స్వీకరిస్తూ పరిపూర్ణ విధేయత విధానాన్ని నెలకొల్పినారు. అల్లాహ్ వీరందరి స్థాయిని పెంచుగాకా!

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: మహ్‌మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)**

(2వ పేజి తరువాత) తదుపరి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా దుఆ చేయించినారు.

దుఆ తరువాత అజాన్ అయినది. నమాజ్‌కు ఇంకా సమయం ఉన్నందున హుజూర్ అనేక శాఖల ప్రతి నిధులతో వారి పరిధిలో ఉన్న పనులను స్థితిగతులను సమీక్షించిరి. ఆతిథ్య శాఖకు చెందిన అధికారితో అతిథులకు ఎక్కడెక్కడా నివాసపు ఏర్పాట్లు చేసినారని వారిని అడిగి తెలుసుకొనిరి. మదర్సతుల్ హాఫిజ్, ఆయిషా అకాడమి, గెస్ట్ హౌజ్, జామియా హాస్టల్ పీస్ విలేజిలో నివాసం ఉండువారు అతిథిల కోసం స్వచ్ఛంధముగా తమ గృహాలను ఇచ్చినట్లు కూడ తెల్పిరి. ప్రస్తుతం అమెరికా నుండి సుమారు 1500 వందల మంది అతిథులు వచ్చినారని కూడ హుజూర్‌కు తెలుపడం జరిగినది. అందుకు హుజూర్ గారు వచ్చిన అతిథులు వెను వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారా? లేదా? అని కూడ అడిగి తెలుసుకొనిరి. సమాధానముగా ఆ అధికారి అమెరికా, మరియు ఇతర దేశాల నుండి వచ్చిన వారికి జమాఅత్ కార్డులు ఉపయోగ పడుతాయని తెల్పెను.

ఆతిథ్య విభాగానికే చెందిన మరొక శాఖ భోజన సదుపాయాలు కల్పించడం వారిది. ఆ శాఖకు చెందిన ప్రతినిధిని హుజూర్ గారు వివరాలు అడిగి తెలుసుకోగా, బస చేసిన ప్రతి చోట భోజన సాదుపాయాలు కల్పించడం జరిగినదని ఆ శాఖకు చెందిన ప్రతి నిది సమాధానం ఇచ్చిరి.

ఆ తరువాత హుజూర్ గారు స్త్రీ, పురుషుల జల్సా ప్రాంగణములను సమీక్షిస్తూ, అందుకు తగిన ఏర్పాట్లను, మరియు మరుగుదోడ్ల పరిశుభ్రతను గూర్చి ప్రశ్నించగా, స్త్రీ, పురుషుల జల్సా ప్రాంగణము, హాలు, ఇరువైపుల సుమారు 80,80 మరుగుదోడ్లను కూడ ఏర్పాటు చేయడమైనదని ఆయా శాఖకు చెందని అధికారి సమాధానం ఇచ్చెను. పరిశుభ్రత శాఖకు చెందిన టీములు నిరంతరం పని చేయుచున్నాయని, హుజూర్ గారికి తెల్పిరి. హుజూర్ గారు పరిశుభ్రత వైపు ప్రత్యేక శ్రద్ధను చూపించాలని కూడ వారికి మరల సూచించిరి. తరువాత జామియా అహ్మదియ్యకు చెందిన విద్యార్థులను వరుస క్రమములో నిలబడాలని హుజూర్ గారు కోరగా, అందరు వరుస క్రమములో నిలబడిరి. వారితో మీకు వరుసగా రెండు మూడు రోజులు మేల్కొనే అలవాటు ఉన్నాదా? అని ప్రశ్నిస్తూ మీకు ఆ అలవాటు ఉండవలెనని, అందుకు రాంత్రిభవళ్ళు మేల్కొని పనులు చేసినచో అనుభవం కూడ వచ్చునని మరల హుజూర్ గారు స్వయముగా సూచించిరి.

హుజూర్ గారు జామియా విద్యార్థులను వారి తరగతుల ప్రకారం పిలుస్తు వారు జల్సా సమయంలో చేయు డ్యూటీలను గూర్చి ప్రశ్నించిరి.

అందుకు నాలుగురు, ఐదుగురు విద్యార్థులు తమ డ్యూటిలు జల్సా సాలాన కార్యలయంలో ఉన్నవని సమాధానం ఇచ్చిరి. అందుకు హుజూర్ గారు ఎక్కవ సంఖ్యలో విద్యార్థులను కార్యాలయ విధులలో నియమించారు. జామియా విద్యార్థులను పని ఎక్కువగా ఉన్న చోట నియమించాలని సూచించిరి. అందుకు జల్సా నిర్వాహాణ అధికారి, వివిధ ప్రాంతాలలో వారిని అవసరాని కనుగు ణముగా తరలించాలనే ఉద్దేశంతో మరియు మరి కొందంరిని లంగర్ ఖానాలో నియమించనున్నట్లు సమాధానం ఇచ్చిరి. ఆతరువాత హుజూర్ గారు రాత్రి 8 గంటల ప్రాంతములో నమాజ్ మఘ్‌రిబ్ వ ఇషా లను చదువించి విడిది గృహమునకు వెళ్ళిరి.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660

మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

**ఈ ఆజ్ఞను పాటించండి, కనీసం ఒకమారు ప్రసంగమును వినండి, చూడండి.**

### సమయప్రధాత ప్రసంగమును స్వయముగా ఆలకించండి.

సయ్యదిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మహుల్లాహు తాలా 1998,మే 3 న బెల్జియం దేశపు వార్షిక బహిరంగ సమావేశంలో తమ ప్రసంగములో ఇలా తెల్పిరి:మరోమారు ఆదేశించునది ఏమనగా స్వయంగా నా ప్రసంగమును ఆలకించండి. అల్లాహ్ తాలా ఎవరికైతే స్థోమతను కల్పించాడో వారు తప్పక డిష్ ఆంటిన ఏర్పటు చేసుకొనగలరు. మరియు ఏచోట నుండి ప్రసారమైనను స్వయముగా ఆ ప్రసంగమును వినండి. దాని వలన మీ హృదయంలో స్వచ్ఛమైన మార్పు ఏర్పడుతుంది. వాస్తవము ఏమనగా: చాలా మంది ధర్మపండితులు మనోఉల్లాసం కల్గించే ఉపన్యాసములు ఎన్నిచేసినను అహ్మదీయుల చెవులు మాత్రం నా ఉపన్యాసం వినుటకే అలవాటు పడినవి. ఏవిధముగానైతే నా పిలుపును ఆచరిస్తారో, ఆవిధముగా మరే పండితుని పిలుపుపై ఆచరించడంలేదు. నావచనములు ప్రాధాన్యత కల్గినవని నేను భావించడం లేదు, కాని మీరు నా వచనములకు ప్రాధాన్యతను ఇస్తున్నారు.అందుకే మిమ్ము ఉపదేశించుచున్నాను. స్వయంగా మీరు ఆ వచనములను వినండి, చూడండి. మీలో తప్పక మార్పు కల్గుతుంది. మేము అనుభవంతో చెబుతున్నాము ఇంగ్లాండ్‌కు చెందిన చాలా కుటుంబాలు మురబ్బి గారు ప్రసంగ సారంశమును వినిపిస్తున్నాడు, ఆ ప్రసంగము మన వరకు చేరుతుంది, దానిని విన్నచో సరిపోతుంది, దానినే వినెదము అని భావించేవారు. కాని ఏప్పుడైతే వారి గృహాలలో ఆంటీన ఏర్పాటు చేసుకొని,వారందరు స్వయముగా నాప్రసంగమును వినడం ప్రారంభించారో వారిలో పుర్తిగా మార్పు కల్గినది. వారిలో చాలా మంది నేడే మేము అహ్మదియులమైనట్లుగా అనుభూతి చెందుచున్నామని నాకు ఉత్తరములు వ్రాయుచున్నారు. అమెరిక, కెనడ, ఇతర దేశాలలో నివసించే అహ్మదీయులందరి పరిస్థితులు ఇలానే గలవు. వారు ఇంతకు పూర్వము మరేదో భావించేవారు. కాని ఏవిధముగానైతే నేను శ్రమిస్తు మీకు శిక్షణ ఇచ్చుచున్నానో, అల్లాహ్ దయానుగ్రహములతో ఖురాను, హదీసుల విజ్ఞానాన్ని మీకు అందిస్తున్నానో, హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలను ఎంచుకొని మీముందు ప్రవేశపెడుచున్నానో, ఇదంతయు నా కర్తవ్యము. నాకే అల్లాహ్ ఈ అనుగ్రహమును ప్రసాదించుచున్నాడు. ఎందుకనగా అతడు నన్ను అహ్మదీయులకు అధిపతిగా ఎంచుకొనెను. ఇది అతని బాద్యతయే, నేను స్వయంగా ఏమి చేయలేను. అతడే నా వఛనములలో ఈ ప్రభావాన్ని కల్పించినాడు, అందుకే మీరు వినుటకు,దానిపై ఆచరించుటకు సిద్ధముగా నున్నారు. కావున ఒకమారు ప్రయత్నించి చూడండి.

ఒకవేళ మీలో స్వయంప్రతిపత్తిగా ప్రసంగాలు వినే అలవాటు ఆరంభమైనచో, జమాత్ చేసిన ఏర్పాట్ల వలన, లేదా స్వయంగా చేసుకొనిన ఏర్పాటు వలన గాని, ప్రతి అహ్మదీయ యువకుడు, వృద్దుడు, స్త్రీలు, పురుషులు, బాలబాలికలు అందరు కనీసం వారంలో ఒకమారు ఎం.టి.ఎ ద్వారా ప్రయోజనం పొందినచో, వారమంతయు ఎం.టి.ఎ చూడమని ఆదేశించను, కేవలం ఒకమారు ప్రయోజనం పొందినచో, వారమంతయు దాని అనుభూతి మీకు కల్గుతుంది. అందుకే ఈ ఆజ్ఞను ఒకమారు తప్పక శిరసా వహిస్తు జుమా ప్రసంగమును చూడండి, వినండి.

**(బెల్జియం వార్షిక బహిరంగ సభ 3 మే 1998)**

| | |
|---|---|
| **ఇమామ్ వాఖ్యములు** | **“ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)** |

**దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)**

(12వ పేజి తరువాత)

(1)

ఆలస్యముగా వచ్చి కూడ ఎన్నో రకాలుగా ముందుకు వెళ్లిపోయిన ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అదృష్ట అనుచరులలో ఒకరు హ్రజత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు. ఈ విధముగా ఇస్లాం చరిత్రలో వారొక గొప్ప స్థాయికి చేరిరి. హ్రజత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు అసలు పేరు అబ్దుష్షమ్స్. వారు విశ్వసించినప్పుడు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పేరు అబ్దుర్రహ్మాన్ అని పెట్టిరి. కథనము ప్రకారము పిల్లులను పోషించుటలో వారు ఆసక్తి కలిగియుండిరి. పిల్లిని అరబ్బిలో హిరతున్ అంటారు. అందుకే వారి మారు పేరు అబూహురైరహ్ (పిల్లుల తండ్రి) అని మారిపోయినది. కనుక వారు అబూహురైరహ్ అను పేరుతోనే గుర్తించబడిరి. వీరు యమన్‌లోని దౌసి జాతీయులు. దౌసి జాతి నుండి మొదటగా ఇస్లాంలో చేరిన హ్రజత్ తుఫైల్ బిన్ అమర్ అద్దౌసి ప్రచారముతో దౌసి జాతిలోని చాలా మంది ఇస్లాంను స్వీకరించిరి. వీరిలో హ్రజత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు కూడ ఇస్లాంను స్వీకరించు అనుగ్రహము పొందిరి. (అల్ అసాబహ్ సంపుటి 3 పుట 236)

ప్రవక్త ప్రస్థానము కంటే ముందే వారు ఇస్లాంలో చేరిరి. కాని మదీనా ప్రస్థానము తరువాతనే అనగా బదర్, ఉహద్, అహ్జాబ్ మొ॥ యుద్ధముల తరువాత హిజ్రి 6వ సం॥ చివరలో లేదా హిజ్రి 7వ సం॥ ఆరంభములో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అయిరి. ఈ విధముగా సుమారు మూడు సం॥ల వరకు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర సహవాసము లభించినది. కాని ఈ కొద్ది సం॥లలోనే వారు అతి తక్కువ మంది పొందిన విశ్వాస, విజ్ఞాన స్థాయిని పొందిరి.

తాము మదీనా వైపు ప్రస్థానము చేయు స్థితిని వారిట్లు తెలిపిరి. "(మేము మదీనా చేరినప్పుడు) ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ వెళ్లిపోయిరి. నేను అదే సమయమున మదీనా చేరుకున్నాను. ఫజ్ర్ నమాజ్ సబా బిన్ అర్ఫ (రజియల్లాహు అన్హు) నాయకత్వములో చదివినాను. వారిని (మదీనాలో) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమీర్‌గా నియమించిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ వెళ్లినారని దౌసి వలసదారులకు తెలిసినప్పుడు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వచ్చేంత వరకు నిరీక్షించే బదులు ఖైబర్ చేరి వారి సేవలో హాజరు కావాలని నిర్ణయించిరి. హ్రజత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఖైబర్ చేరి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దర్శించి బైఅత్ చేయు సత్కారము పొందిరి. ఖైబర్ యుద్ధములో పాల్గొనుటకు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దౌసి వలసదారులకు అనుమతినిచ్చిరి. ఈ విధముగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి మొదటి యుద్ధములో పాల్గొను అనుగ్రహము లభించినది." (సహీ బుఖారి సంపుటి 2 పుట 604)

ఖైబర్ యుద్ధము నుండి తిరిగి వచ్చిన తరువాత వారు మదీనాలో శాశ్వతవముగా నివాసము ఏర్పరచుకొనిరి. తద్వారా వారు ముహాజిర్ల కోవలోకి చేరిరి.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అభిమానము

ప్రపంచ నాయకులు హ్రజత్ ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర సేవలో హాజరైనప్పటి నుండి వారు పరమపదించే వరకు గల కాలమే హ్రజత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు మొత్తం జీవిత నిధి. వారు స్వయముగా ఇట్లు తెలిపిరి. చాలా కాలము తరువాత విశ్వసించినందున వారి తలుపును వీడి పోనని నేను నిర్ణయించుకొంటిని. కనుక వారు దివారాత్రులు మస్జిద్‌లోనే యుండేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదో ఒక విషయము చెప్పగా నేను వినకుండా యుండకూడదనే వారు బయటికి పోవుటను ఇష్టపడేవారు కాదు. అందుకే మూడు సం॥ల కాలము వారి సహవాసములో గడిపి అంత కంటే ఎక్కువ కాలము గడిపిన వారి కంటే ఎక్కువ హదీసులు ఉల్లేఖించిరి.

"వారి ఒక సోదరులు ఒక సారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై ఇట్లు ఫిర్యాదు చేసెను. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూహురైరహ్ పొద్దంతా ఇక్కడే పడియుంటాడు. ఏదో ఒక పని చేయాలని మీరు ఇతన్ని ఆదేశించండి. వారిట్లు బదులిచ్చిరి. ఒక్కో సారి అల్లాహ్ తఆలా ఇతరుల కారణముగా కూడ ఆహారము నొసంగును. నీకేమి తెలుసు. ఇతని వలన అల్లాహ్ తఆలా నీకు ఆహారము నొసంగుచున్నాడు కావచ్చును".

(తఫ్సీరె కబీర్ విశ్లేషణ అల్‌బఖరహ్ అధ్యాయము సూక్తి 274)

ప్రయాణం లేదా నగరంలో యున్నా, విడిగా లేదా కలిసి యున్నా, హజ్ లేదా యుద్ధములో యున్నా అనుక్షణం వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆస్థానములో యుండి అధికాధికముగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రయోజనము పొందాలని ప్రయత్నించేవారు. వారిట్లనిరి. "ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దర్శించుట నా ఆత్మకు శాంతిని కలిగించేది."

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్).

ఇంకను వారిట్లనేవారు. ఓ రసూలుల్లాహ్ మిమ్ములను దర్శించడంతో నాకు మనశ్శాంతి లభించును. (ముస్నద్ అహ్మద్ సంపుటి 2 పుట 493).

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ఉపదేశము, కార్యమును ఎంతో శ్రద్ధతో చూచి, గుర్తు పెట్టుకునేవారు. విద్యా, విజ్ఞాన చెలిమతో అధికాధికముగా పరిపూర్ణులయ్యేవారు. పవిత్ర సమూహము అస్హాబుస్సుఫ్ఫ అనగా మస్జిదులోనే యుండే నిరుపేదలలో చేరి ఒక రకంగా సాధువులుగా మారిపోయిరి.

అస్హాబుస్సుఫ్ఫలో ప్రవేశము

అస్హాబుస్సుఫ్ఫ అనగా కొందరు అనుచరులు ప్రాపంచిక కార్యములను వీడి మస్జిద్ నబ్వీలో తూర్పు వైపున గల ఒక కప్పు వేయబడిన వరండాలో నివసించుచు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశములతో లబ్ధి పొందేవారు. ఈ స్థలము అనుచరుల విద్యాభ్యాసము, శిక్షణ కొరకు పాఠశాలగా ఉపయోగపడేది. ఇందులో ఉపాధ్యాయులుగా స్వయముగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుండిరి. ఇక్కడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు పవిత్ర ఖుర్‌ఆన్, సున్నత్ బోధన పొందేవారు. వీరిలో వలస వచ్చినవారే అధికులు. వీరు బీద జీవితమును గడుపుటకు ప్రాధాన్యతనిచ్చిరి. ఈ అస్హాబుస్సుఫ్ఫను అజ్యాఫుల్ ఇస్లాం లేదా ఖుర్రా అని కూడ పిలిచేవారు. వివాహము చేసుకున్న లేదా ఏదేని ఆదాయ మార్గమును అవలంబించిన వ్యక్తి స్వచ్ఛందముగా అస్హాబుస్సుఫ్ఫ నుండి బయటికి వెళ్లిపోయేవారు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సామాన్యుల పట్ల చాలా శ్రద్ధ చూపేవారు. ధనిక అన్సార్, ముహాజిర్లు కూడ వీరి పట్ల శ్రద్ధ చూపేవారు.

హ్రజత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు కూడ పవిత్ర


ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

SUFI AHMAD Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

జమాఅత్ అస్‌హాబుస్సఫ్ఫలో గడిపిన కాలములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సహవాసముతో అధికాధికముగా ప్రయోజనము పొందిరి. అబూహురైరహ్ ఈ కాలపు ఒక విశ్వాసభరిత సంఘటనను ప్రస్తావించుచుందురు. దీనితో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దూరదృష్టి కాంతి, గొప్ప విశ్వాస పూరిత మహిమ కూడ తెలియును. వారిట్లుందురు.

"నా స్థితి ఎట్లుండెననగా దేనితోనైనా నా ఆకలి కొంచెం తీర్చుకోగానే నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరయ్యేవాడిని. నేనెన్నడు రుచికరమైన ఆహారము భుజించలేదు, అందమైన దుస్తులు ధరించలేదు, నాకే సేవకుడు లేకుండెను. నాకు ఆకలి ఎక్కడ అయినప్పుడు ఎవరినో ఒకరిని ఖుర్‌ఆన్ సూక్తి భావము అడిగేవాడిని. వాస్తవానికి దాని భావము నాకు బాగుగా తెలిసియుండేది. కాని ఇలా అతడు నా గురించి ఆలోచించి ఏదో తినిపించునని భావించేవాడిని. ఒక రోజు ఇదే స్థితిలో యుండగా హజ్రత్ అబూబకర్ రజి. నా సమీపము నుండి వెళ్లుచుండిరి. నేను వారితో పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఒక సూక్తి భావము అడిగినాను. తద్వారా వెంట రమ్మని నాకు ఏమైనా తినిపింతురని నా ఉద్దేశముండెను. కాని వారు నన్ను వెంట తీసుకెళ్లకుండానే వెళ్లిపోయిరి. వారి తరువాత హజ్రత్ ఉమర్ రజి. వెళ్లిరి. వారు కూడ అలాగే చేసిరి. ఇంతలోనే మస్జిద్‌లో ఒక వైపు ఒక కిటికి తెరుచుకున్నది. నా ముఖమును చూచి వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆకలిని గమనించిరి. అబూహురైరహ్! అని పిలిచిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను వచ్చినానని అన్నాను. వారితో నేను వారింటికి చేరుకున్నాను. అక్కడ ఒక కటోరాలో పాలు యున్నట్లు వారు చూచి ఇదెక్కడి నుండి వచ్చినవని అడిగిరి. ఫలానా వ్యక్తి మీ కొరకు పంపినాడని సమాధానము వచ్చినది. అబూహురైరహ్! అహ్లె సుఫ్ఫ దగ్గరికి వెళ్లి అందరిని పిలుచుకొని రమ్మని నన్ను ఆదేశించిరి. అప్పుడు మస్జిద్‌లో ఏడుగురు వ్యక్తులుండిరి. అప్పుడు రూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ (అస్‌హాబుస్సఫ్ఫ) వ్యక్తులను పిలవడం నాకు నచ్చలేదు. ఈ పాలు నాకు లభించును, వాటిని త్రాగడంతో నాకు కొంత శక్తి వచ్చును, ఈ కొద్ది పాటి పాలు వీరందరికి ఎలా సరిపోవునని నేను భావించితిని. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును పాటించుచు అహ్లె సుఫ్ఫ వద్దకు వచ్చి మిమ్ములను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలిచినారని చెప్పినాను. అహ్లె సుఫ్ఫ అందరు హాజరైనారు. వారందరు కూర్చున్న తరువాత అబూహురైరహ్ ఈ కటోరా తీసుకొని వరుసగా ఒక్కొక్కరికి పాలు త్రాగించుమని అనిరి. నేను వరుసగా ఒక్కొక్కరికి పాలు త్రాగించడం మొదలు పెట్టినాను. వారిలోని ప్రతి ఒక్క వ్యక్తి పుష్టిగా త్రాగెను. వారు చిరునవ్వుతో తల పైకి లేపి ఇక నేను నువ్వు మాత్రమే మిగిలినామని అనిరి. అవును ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అని నేనన్నాను. సరే ఇక నీవు త్రాగమని వారనిరి. నేను త్రాగగా ఇంకా త్రాగమని వారు నాతో అనిరి. నేను మరల త్రాగినాను. వారు నన్ను మరల త్రాగమన్నారు. నేను త్రాగినాను. ఇలా వారు అనుచుండగా నేను త్రాగుతూ పోయినాను. తుదకు ఓ రసూలుల్లాహ్ మిమ్ములను సత్యముతో పంపిన అల్లాహ్ ప్రమాణముగా మరింత త్రాగే అవకాశము లేదని నేను వేడుకున్నాను. అనంతరం మిగిలిన ఆ పాలను వారు తీసుకొని త్రాగిరి". (తిర్మిజి)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవ

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు దివారత్రులు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో నిమగ్నమయ్యేవారు. దీనిని వారు తమ కొరకు గౌరవప్రదముగా భావించేవారు. వారు స్వయముగా ఇట్లు తెలిపిరి.

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూత్ర విసర్జనకు పోయినప్పుడు నేను నీరందించేవాడిని. వారు సల్లల్లాహు అలైహి వసల్లం దానితో శుభ్రము చేసుకునేవారు. అనంతరం తమ హస్తమును భూ మట్టిలో రుద్దేవారు. అప్పుడు నేను మరో నీటి చెంబును తీసుకొచ్చి ఇచ్చేవాడిని. వారు సల్లల్లాహు అలైహి వసల్లం దానితో వజూ చేసుకునేవారు". (సునన్ అబీ దావూద్)

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు పట్ల ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అపార నమ్మకముండెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడైనా ఏదేని వస్తువు అస్‌హాబుస్సఫ్ఫలో పంచిపెట్టినప్పుడు అధికముగా హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ద్వారనే పంచిపెట్టేవారు. ఎవరినైనా పిలిపించదలచినచో కూడ హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ద్వారనే పిలిపించేవారు.

వారి జ్ఞాపక శక్తి

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు గడిపిన ఈ అతి కొద్ది కాలములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితములోని ప్రతి చర్య, కార్యము, వారి ప్రార్థనలు, సద్గుణములను చాలా దగ్గరి నుండి వారు దర్శించినారు. వారి ఉపదేశములను తమ యదలో దాచుకున్నారు. అనంతరం వారి ప్రయోజనమును ముందుకు మంచిగా పంచిపెట్టినారు. ఆరంభములో వారికి ఆంహజ్రత్ పవిత్ర ఉపదేశములు గుర్తుండేవి కావు. ఈ విషయమును వారు స్వయముగా ఇట్లు తెలిపిరి.

"ఒక రోజు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను మీతో అనేక విషయములను వింటాను. కాని (జ్ఞాపక శక్తి తక్కువ యున్నందున) కొన్ని మీ ఉపదేశములను మరచి పోతుంటానని వేడుకున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చద్దరు పరచుమని అనగా నేను చద్దరు పరచినాను. వారు రెండు చేతులతో దోసిళ్లు చేసి చద్దరులో వేసిరి. ఈ చద్దరును చుట్టుకొని తమ యదకు తాకించుకొనుమని ఆదేశించగా నేను యదకు తాకించుకున్నాను. ఆ తరువాత నేనెన్నడు వారి ఉపదేశమును మరచిపోలేదు". (సహీ బుఖారి కితాబుల్ ఇల్మ్ సంపుటి 1 పుట 22)

వారు చాలా ప్రేమతో హదీసులను చెప్పేవారు. ఒక్కో సారి అందరి కంటే నా ప్రియమైన మిత్రుడు అబుల్ ఖాసిమ్ ఇట్లనిరని అనేవారు. మరోసారి నా అభిమాన రూపం తెలిపెను అని చెప్పే వారు. ఒక్కో సారి అత్యంత సత్యుడు, అత్యంత ధృవీకరించబడిన వారిట్లనిరనే వారు. ఇలా చెప్పేటప్పుడు వారి స్వరములో దుఃఖము తొణికిసలాడేది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశములు వినుటలో వారికి ఎంత ఆసక్తి యుండెననగా ఒక సారి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధములో చిక్కిన ధనమును పంచి పెట్టుచుండగా ప్రజలు నాకు నాకు అంటూ అడుగుచుండిరి. కాని వారు మౌనముగా యుండిపోయిరి. అబూ హురైరహ్ నీ మిత్రులు చిక్కిన ధనమును అడుగుచున్నారు. కాని నీవు మాత్రము మౌనముగా యున్నావని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనగా ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను మీతో విద్యను యాచించుచున్నానని అనిరి. ఇదే కారణము వలన అందరి కంటే ఎక్కువ హదీసుల నిధిని హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు అందించిరి. వీటి సంఖ్య 5374కు చేరినది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు జాతుర్రికా, వాదియుల్ ఖురా, హునైన్, తబూక్ యుద్ధములలో పాల్గొను అనుగ్రహము పొందిరి. ఇదే విధముగా మక్కా విజయము సందర్భమున కూడ వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుండిరి. ఇంకా హజ్జతుల్ విదా సందర్భమున వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుండే సత్కారము పొందిరి.

హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు హయాంలో మార్గభ్రష్ట కుట్ర మొదలైనప్పుడు వర్తమాన ఖలీఫాతో కలిసి హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఈ కుట్రను అంతమొందించుటకు శతవిధాలా కృషి చేసిరి.

ఈ అంశము గురించి కూడ హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు హదీసులు తెలిపినారు. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు శుభప్రద కాలములో వారు సీరియా మైదానములో జరిగిన యర్మూక్ యుద్ధములో కూడ పాల్గొనిరి. (తారీఖ్ దమిష్క్ పుట 429)

ఇదే విధముగా ఫారూఖీ కాలములో ఆజర్ బాయిజాన్, ఆర్మీనియాపై దాడి చేసినప్పుడు హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇతర అనుచరులతో కలిసి ఒక వీర సైనికునిగా పాల్గొనిరి.

(రాబోవు సంచికలో)

**EDITOR**
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
**SUB EDITOR:**
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
**POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday,** 28 **FEB 2019 Issue No. 09**

**MANAGER**
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)**

(1) وَالسَّابِقُونَ الْأَوَّلُونَ مِنَ الْمُهَاجِرِينَ وَالْأَنْصَارِ وَالَّذِينَ اتَّبَعُوهُمْ بِإِحْسَانٍ رَّضِيَ اللّٰهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ وَأَعَدَّ لَهُمْ جَنَّاتٍ تَجْرِي تَحْتَهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا أَبَدًا ذَالِكَ الْفَوْزُ الْعَظِيمُ۔

(2) مِنَ الْمُؤْمِنِينَ رِجَالٌ صَدَقُوا مَا عَاهَدُوا اللّٰهَ عَلَيْهِ فَمِنْهُمْ مَنْ قَضٰى نَحْبَهُ وَمِنْهُمْ مَّنْ يَّنْتَظِرُ وَمَا بَدَّلُوا تَبْدِيلًا۔

గౌ॥ సభాధ్యక్షులు, గౌ॥ శ్రోతలారా! ఆహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనచరులు హ్రజత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు, హ్రజత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు హ్రజత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్హు జీవిత చరిత్రలను సమయయానుసారము ప్రస్తావించాలని నన్ను ఆదేశించనైనది. ఆరంభములో నేను పఠించిన సూక్తులలో అనుచరుల గొప్పతనమును అల్లాహ్ తఆలా ప్రస్తావించుచు ఇట్లు నుడివెను.

(అత్తౌబహ్:100) "ముహాజిర్, అన్సార్‌లలో ముందంజ వేయు మొదటి వారు సత్కర్మలు చేయుచు వారిని అనుసరించువారితో అల్లాహ్ రాజీ పడెను. వారు అతనితో రాజీ పడిరి. వారి కొరకు అతడు పంట కాలువలు ప్రవహించు స్వర్గములను సిద్ధపరచి యున్నాడు. వారందులో శాశ్వతముగా యుందురు. చాలా గొప్ప విజయమిది."

(అహ్జాబ్:24) "విశ్వాసులలో అల్లాహ్ కొరకు ఏ విషయము కొరకు వాగ్దానము చేసి యుండిరో దానికి సత్యరూపమిచ్చిన పురుషలున్నారు. వారిలో తన మొక్కుబడిని చెల్లించినవాడు కూడ యున్నాడు. వారిలో ఇంత వరకు ఎదురు చూచుచున్నవాడు కూడ యున్నాడు. వారు తమ నడవడిలో ఎట్టి మార్పు చేయలేదు."

అనుచరుల గొప్ప స్థాయిని వివరించుచు హ్రజత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"గౌ॥ అనుచరులు ఒక పవిత్ర సమూహము. వారు తమ ప్రవక్త నుండి ఎన్నడు దూరము కాలేదు. వారి సల్లల్లాహు అలైహి వసల్లం మార్గములో ప్రాణమిచ్చుటకు కూడ వారు వెనుకాడేవారు కాదు. వారి గురించి مِنْهُمْ مَنْ قَضٰى نَحْبَهُ وَمِنْهُمْ مَّنْ يَّنْتَظِرُ అని వచ్చెను. అనగా కొందరు తమ హక్కును చెల్లించినారు, మరి కొందరు మేము కూడ ఇదే మార్గములో ప్రాణ త్యాగము చేయాలని నిరీక్షించుచున్నారు. అనుచరులు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ఉజ్వల సాక్ష్యులైనందున ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, గొప్పతనము తెలియును. .... అనుచరులను గౌరవించిన వారే ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిజముగా గౌరవించును. అనుచరులను గౌరవించని వారు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అసలే గౌరవించరు. నేను ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించుచున్నాని ప్రకటించు వ్యక్తి అసత్యుడు. ఎందుకనగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించు వ్యక్తి అనుచరులను ద్వేషించలేడు".

(అల్ హకమ్ సంపుటి 8 నం.8 దివి:24 ఫిబ్రవరి 1904 పుట 2)

గౌ॥ శ్రోతలారా! ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరొక్క సారి తనను పోలిన వ్యక్తి రూపంలో అవతరించుదురని అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో నుడివెను. ఈ విధముగా తరువాత వచ్చే వారెంతో అదృష్టవంతులు. ఎందుకనగా వారిని పోలిన ఇమామ్ మహ్దీ, వాగ్దత్త మసీహ్‌ని దర్శించి, వారి హస్తమున బైఅత్ చేయు అనుగ్రహము లభించిన వారికి కూడ అనుచరుల స్థాయి నొసంగబడెను. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను.

هُوَ الَّذِي بَعَثَ فِي الْأُمِّيِّينَ رَسُولًا مِّنْهُمْ يَتْلُو عَلَيْهِمْ آيَاتِهِ وَيُزَكِّيهِمْ وَيُعَلِّمُهُمُ الْكِتَابَ وَالْحِكْمَةَ وَإِنْ كَانُوا مِنْ قَبْلُ لَفِي ضَلَالٍ مُّبِينٍ۔ وَآخَرِينَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوا بِهِمْ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ۔

(అల్ జుమా:3,4)

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఈ సూక్తి అసలు భావమేమనగా ప్రజలు విద్య, విజ్ఞానమును పూర్తిగా కోల్పోయిన సమయములో అల్లాహ్‌యే ప్రవక్తను పంపెను. అప్పుడు ఆత్మ సంపూర్ణతకు అవసరమున్న విజ్ఞాన, ధార్మిక విద్యలు, విద్యా, ఆచరణలో మానవ మనసులు పరిపూర్ణమగు విద్యలు అదృశ్యమయ్యెను. ప్రజలు మార్గ భ్రష్టులైరి. అనగా అల్లాహ్, అతని సత్పథము నుండి చాలా దూరము వెళ్లిపోయిరి. అటువంటి సమయములో అల్లాహ్ తఆలా తన నిరక్షరాస్యులైన ప్రవక్తను పంపెను. ఆ ప్రవక్త అనుచరుల మనసులను పవిత్రము చేసెను. ఇస్లాం శాసన విద్య, విజ్ఞానముతో వారిని పూరించిరి. అనగా సంకేతములు, మహిమలతో వారిని సంపూర్ణ నమ్మకము వరకు చేర్చిరి. దైవ గుర్తింపుతో వారి హృదయములను ప్రకాశవంతము చేసిరి. అనంతరం ఇట్లనిరి. ఒక పక్షము తుది కాలములో ప్రత్యక్ష్యమగును. వారు కూడ మొదట అంధకారము, దుర్మార్గములో పడి యుందురు. విద్య, విజ్ఞానము, నమ్మకము కోల్పోవుదురు. అప్పుడు అల్లాహ్ వారిని కూడ అనుచరుల రూపంలో అనుగ్రహించును. అనగా అనుచరులు రజి. దర్శించినదే వారికి దర్శింపజేయబడును. తుదకు వారి వినమ్రత, నమ్మకము కూడ అనుచరుల వినమ్రత, నమ్మకము వలె అగును. .... ఈ సూక్తి అర్థమేమనగా ఘోర దుర్మార్గము తరువాత సన్మార్గము, విజ్ఞానము పొందువారు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలు, శుభములను దర్శించిన వారు రెండు పక్షములు మాత్రమే గలవు. ఒకరు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ కంటే ముందు ఘోర అంధకారములో పడియున్న ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు రజి. అనంతరం వారు అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రవక్త కాలము పొందిరి. మహిమలను తమ కనులతో దర్శించిరి. భవిష్యవాణీలను తిలకించిరి. ఆ నమ్మకము వారిలో ఒక మార్పును సృష్టించెను. తద్వారా వారు ఒక ఆత్మ వలె మారిరి. రెండవ పక్షము పై సూక్తి అనుసారము అనుచరుల రూపంలో యున్న వాగ్దత్త మసీహ్ పక్షము. ఎందుకనగా ఈ పక్షము కూడ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల వలె మహిమలను దర్శించునట్టిది. అంధకారము, దుర్మార్గము తరువాత సన్మార్గము పొందునట్టిది. ఆఖరీన మిన్‌హుమ్ సూక్తిలో ఈ పక్షము కూడ మిన్‌హుమ్ ధనముతో అనగా అనుచరుల పోలిక వరము నుండి భాగము నొసంగబడెను. ఇందులో గల సంజ్ఞ ఏమనగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు మహిమలను దర్శించి, భవిష్యవాణీలను తిలకించినట్లే వీరు కూడ దర్శింతురు".

(అయ్యాముస్సులహ్ – తఫ్సీర్ హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంపుటి 3 పుట 128,129)

గౌ॥ శ్రోతలారా! ఇటువంటి అదృష్టవంతులైన వ్యక్తుల గురించే ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం اصحابی کالنجوم فبایہم اقتدیتم اهتدیتم (మిష్కాత్ కితాబుల్ మనాఖిబ్) అనగా నా అనుచరులు నక్షత్రముల వలె యున్నారు. మీరెవరినా అనుసరించినా సన్మార్గ గోపురమునకు చేరుదురని అనిరి. ఇంతకు ముందు చెప్పినట్లు మొదటి కాలము, ద్వితీయ కాలమునకు చెందిన ఈ గొప్ప స్థాయి గల అనుచరులను వరుసగా సయ్యద్నా హ్రజత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు, హ్రజత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్హు గురించి అల్లాహ్ తఆలా అనుగ్రహముతో ప్రస్తావింతును ఇన్షాఅల్లాహ్.

(10వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz